


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

శనివారం 15 నవంబర్ 2025

## అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు

### చేసిన రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు





**ఖమ్మం (సూర్య బ్యూరో):** రఘునాధపాలెం మండలంలో పర్యటించి శుక్రవారం పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు శంఖుస్థాపనలు చేశారు. మంత్రి ఈ సందర్భంగా మండలంలోని ఈర్లపూడి గ్రామం ఎస్సి కాలనీలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి

2లో

## భూ సమస్యల పరిష్కారంలో

# నిర్లక్ష్యం వహిస్తే చర్యలు...

-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

-రెవెన్యూ సదస్సుల భూ సమస్యల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్






**ఖమ్మం (సూర్య బ్యూరో):** రెవెన్యూ భూ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను హెచ్చరించారు రెవిన్యూ సదస్సు దరఖాస్తుల పరిష్కారంపై అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి, శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజలకు ఉన్న భూ సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని,

2లో

## స్పైడర్ ఎలక్ట్రిక్‌కు

## 87 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక




2లో




శుక్రవారం నవంబర్ 14 బాలల దినోత్సవ సందర్భం గా స్మార్ట్ కిడ్స్ పాఠశాల లో నిర్వహించిన కార్యక్రమం లో ధీయుక్తి, ధైర్యసాహసాలతో కాకతీయ వంశ ప్రతిష్టను పెంచి, స్త్రీ సాధికారతకు ప్రతీక అయిన కాకతీయ సామ్రాజ్య చక్రవర్తి మహారాణి రుద్రమదేవి గారి వేషధారణ లో పిట్టల గుణ ప్రదీక్ష అలరించింది.

## శ్రీకృష్ణ ప్రసాద్ మెమోరియల్ పోలీస్ వెల్ఫేర్ స్కూల్లో క్రీడా పోటీలు





**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**
పాఠశాలల్లో క్రీడల పోటీలు విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యానికి తోడ్పడతాయని శ్రీకృష్ణ ప్రసాద్ మెమోరియల్ స్కూల్ చైర్పర్సన్ నిష్ఠశర్మ

2లో

## పొలం బాట పట్టిన రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు

-రఘునాథపాలెం మండలం రజబ్ అలీ నగర్‌లో పొలాలు సందర్శించిన మంత్రి తుమ్మల

-పామాయిల్ సాగు చేయాలని రైతులకు సూచన




**ఖమ్మం (సూర్య బ్యూరో):** పత్తి మొక్కజొన్న సాగుకు బదులు పామాయిల్ సాగుతో రైతులకు లాభాలు వస్తాయని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు

2లో

# భూ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు...

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**మొదటిపేజీ తరువాయి**

భూ భారతి దరఖాస్తులు, పెండింగ్ సాదా బైనామా , రెవెన్యూ సదస్సు దరఖాస్తులు యుద్ద ప్రాతిపదికన పరిష్కరించాలని ఆదేశించారు.గతంలో పలు మార్లు సమావేశాలు నిర్వహించి సూచనలు చేసినప్పటికీ కొన్ని మండలాల్లో ఆశించిన పురోగతి లేదని అన్నారు. పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం వరకు సెలవుల్లో కూడా అధికారులు పూర్తి స్థాయిలో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ హెచ్చరించారు. ఆన్ లైన్ లో ఉన్న సాదా బైనామా దరఖాస్తుల పరిశీలన వెంటనే ప్రారంభించాలని, డెస్క్ పరిశీలన ద్వారా అనర్హుల దరఖాస్తులను తిరస్కరించి ఆర్డీఓకు ఫార్వార్డ్ చేయాలని అన్నారు. నిబంధనల ప్రకారం అర్హత ఉన్న దరఖాస్తులకు జి.పి.ఓ., ఆర్.ఐ, సర్వేయర్ ద్వారా క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సాదా బైనామా దరఖాస్తులలో అమ్మకందారుల రికార్డ్ సరిగ్గా లేకపోతే తిరస్కరించాలని, ప్రభుత్వ భూములు, నాలాలు, చెరువు ఎఫ్.టి.ఎల్., బఫర్ జోన్ పరిధిలో భూముల పట్టా కోసం సాదా బైనామా దరఖాస్తులు వస్తే నేరుగా తిరస్కరించవచ్చని, వీటిని డెస్క్ పరిశీలన ద్వారా గుర్తించాలని, ఈ ప్రక్రియ ప్రతి మండలంలో ఆదివారం నాటికి పూర్తి చేయాలని అన్నారు. ప్రతి భూ సమస్య దరఖాస్తు సంబంధించి తిరస్కరిస్తే కారణాలు స్పష్టంగా తెలియజేస్తూ ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. మండలాలను ఆకస్మికంగా తనిఖీ చేసే సమయంలో తిరస్కరించిన దరఖాస్తులను ర్యాండంగా చెక్ చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన సాదా బైనామా దరఖాస్తులు, అసైన్మెంట్ దరఖాస్తులు పక్కన పెట్టి మిగిలిన 16 వేల దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. సమీక్ష లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రతి మండల పరిధిలో 2 నుంచి 3 బయోమెట్రిక్ డివైజ్ లు పెట్టుకొని త్వరగా పెండింగ్ దరఖాస్తుల స్క్రూటినీ పూర్తి చేయాలని అన్నారు. అనంతరం మండలాల వారీగా సాదా బైనామా, రెవెన్యూ సదస్సులు దరఖాస్తుల స్క్రూటినీ సమీక్షిస్తూ పలు సూచనలు చేశారు. ఈ వీడియో సమావేశంలో కల్లూరు నుండి సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, వివిధ మండలాల నుండి తహసీల్దార్లు, కలెక్టరేట్ ఏ.ఓ. కె. శ్రీనివాసరావు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# స్పైడర్ ఎలక్ట్రిక్‌కు 87 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక

**మొదటిపేజీ తరువాయి**

ప్రముఖ అంతర్జాతీయ ఎలక్ట్రిక్ వాహన రంగ సంస్థ స్పైడర్ ఎలక్ట్రిక్ కు తమ కళాశాలకు చెందిన 87 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. శుక్రవారం కళాశాల ఆవరణలో జరిగిన ప్రాంగణ నియామకాలలో విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ పెరుగుతున్న ప్రమాణాల దృష్ట్యా వాహన రంగంలో రానున్న రోజులలో మరింత ఆదరణ ఉంది అని కృష్ణ తెలిపారు. అత్యంత వేగంగా విస్తరిస్తున్న రంగాలలో వాహన రంగం ముందుంటుందని గుర్తు చేశారు. కాగా స్పైడర్ ఎలక్ట్రిక్ 2025వ సంవత్సరానికి గాను ప్రపంచంలో అత్యంత స్థిరత్వం కలిగిన కంపెనీగా టైమ్ మ్యాగజైన్ లో మొదటి స్థానం సాధించిందని తెలిపారు. స్పైడర్ ఎలక్ట్రిక్ వంటి అంతర్జాతీయ సంస్థలలో తమ విద్యార్థులు ఎంపిక అవ్వడం హర్షించదగ్గ విషయం అని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి తెలిపారు. కేవలం సాఫ్ట్‌వేర్ రంగంలోనే కాకుండా ఇతర కోర్ రంగాల వైపు కూడా యువత దృష్టి సారించాలని తద్వారా సమాజంలో సమతుల్యత పాటించగలమని తెలిపారు. గ్రాడ్యుయేట్ ఇంజనీర్ ఉద్యోగాలకు జరిగిన ఎంపికలలో 167 మంది ఈ.సి.ఈ. మరియు ఈ.ఈ.ఈ. విద్యార్థులు పాల్గొనగా 112 మంది రాత పరీక్షలలో ఎంపికై తదుపరి మౌఖిక పరీక్షకు అర్హత సాధించారని, తుది పరీక్షలో 87 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక అయినట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఇతర సదుపాలతో పాటు వార్షిక ఆదాయంగా 2.40 లక్షలు అందుకుంటారని తెలిపారు. సెల్ఫ్ డ్రైవింగ్ కార్స్. ఏ.ఐ. ఆధారిత ఎలక్ట్రికల్ రంగాలు ఆధునిక టెక్నాలజీని శాసిస్తున్నాయని, గడచిన దశాబ్దంలో జరిగిన మార్పులలో ఎలక్ట్రికల్ మరియు వాహన రంగాలు ప్రముఖంగా ఉంటాయని కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ తెలిపారు. వాహనాల తయారీ, సోలార్ ప్యానెల్స్, స్పేర్స్, బ్యాటరీలు అందించే స్పైడర్ ఎలక్ట్రిక్ వంటి సంస్థలు ప్రపంచ వ్యాప్తంగా విస్తరించి ఉన్నాయని, ఎంపికైన విద్యార్థులు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని ఆశించారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపికలు నిర్వహించిన స్విగార్ ఎంటర్ప్రైజెస్ హెచ్.ఆర్ ఎగ్జిక్యూటివ్ కార్తీక్ అన్నామలై తో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, డా. జె. రవీంద్రబాబు, టి.పి.ఒ.యస్. సవిత, కోఆర్డినేటర్ డా.జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

# చిత్తడి నేలలు (వెట్ ల్యాండ్) పరిరక్షణకు కృషి....

**-అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**-చింతకాని మండలం మత్కేపల్లి గ్రామ తుమ్మలమ్మ చెరువును పరిశీలించిన వెట్ ల్యాండ్ కమిటీ**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

చిత్తడి నేలలు (వెట్ ల్యాండ్) గుర్తించి వాటి పరిరక్షణకు చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. చింతకాని మండలం మత్కేపల్లి గ్రామ తుమ్మలమ్మ చెరువును వెట్ ల్యాండ్ కమిటీ తో కలిసి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ చిత్తడి నేలలు గుర్తించడం ద్వారా భూమి యాజమాన్యం ఎట్టి పరిస్థితుల్లో మారదని, రైతులు, భూయజమానులు ఎవరు అనవసర ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. చిత్తడి నేలల్లో పరిమితులు మాత్రమే అమలు చేయడం జరుగుతుందని అన్నారు. నది, ఇతర నీటి వనరుల తీర ప్రాంతంలో లోతు తక్కువగా ఉండి ఎక్కువ కాలం నీటి నిల్వ ఉండే భూములను చిత్తడి భూముల (వెట్ ల్యాండ్) అంటారని, ఈ భూముల సంరక్షణ కోసం 2017 సంవత్సరంలో ప్రభుత్వం కొన్ని నిబంధనలు ప్రవేశపెట్టిందని అన్నారు. చింతకాని మండలాన్ని పైలెట్ క్రింద ఎంపిక చేసి ముందస్తుగా చిత్తడి నేలలు గుర్తించి అక్కడ పర్యావరణ పరిరక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. నీటి వనరుల్లో ఎఫ్.టి.ఎల్., బఫర్ జోన్ సమీపంలో తడి భూములను గుర్తిస్తున్నామని అన్నారు. చిత్తడి నేలల భూ



స్వభావ మార్పు చేయరాదని, పరిశ్రమలు ఏర్పాటు చేయవద్దని, నిర్మాణ వ్యర్థాలు, ఇతర వ్యర్థాలు వేసేందుకు ఉపయోగించవద్దని, శుద్ధి చేయని వ్యర్థాలను విడిచి పెట్టడానికి వీలు లేదని అన్నారు. చిత్తడి నేలల్లో అనేక రకాల మొక్కలు, పక్షులు జంతువులు ఆవాసాలను ఏర్పర్చుకుంటాయని అన్నారు. తడి భూములలోకి కాల్వ సహజ ప్రవాహంలో మానవ జోక్యాన్ని గుర్తించాలని, తడి భూములను రక్షించేందుకు కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా చెరువు మ్యాప్, సరిహద్దులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, జిల్లా నీటిపారుదల శాఖ అధికారి వెంకట్రామ్, చింతకాని మండల తహసిల్దార్ రమాదేవి, ఎంపీడీవో రమాదేవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ ప్రసాద్ మెమోరియల్ పోలీస్ వెల్ఫేర్ స్కూల్లో క్రీడా పోటీలు

**మొదటిపేజీ తరువాయి**

అన్నారు. శ్రీకృష్ణ ప్రసాద్ మెమోరియల్ పోలీస్ సంక్షేమ ఉన్నత పాఠశాలలో ఈరోజు నిర్వహించిన క్రీడా పోటీలను స్కూల్ చైర్ పర్సన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ.... ఈ పోటీలు విద్యార్థులలో ప్రతిభను వెలికితీయడానికి, శిక్షణ ఇవ్వడానికి మరియు వివిధ స్థాయిలలో (జోనల్, జిల్లా, రాష్ట్ర) వారికి అవకాశం కల్పించడానికి దోహదం చేస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏ ఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి, ఏ ఆర్ ఏసీపీ నర్సయ్య, ఆర్ ఐ కామరాజు, స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

**చేసిన రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు**

**మొదటిపేజీ తరువాయి**

రోడ్డు, పంగిడి గ్రామం ఎస్సి కాలనీలో 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి, గ్రామస్థులతో గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. త్రాగునీరు, విద్యుత్ సమస్యలపై ఆరాతీశారు. ఇండ్లపై వెళుతున్న విద్యుత్ తీగల తరలింపు పై కార్యాచరణ చేయాలన్నారు. నియోజకవర్గ పరిధిలో ఇంకనూ ఎన్ని ఎక్స్టెన్షన్ స్తంభాలు అవసరముంది నివేదిక సమర్పించాలన్నారు. ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు ఉన్న రైతులకు ప్రభుత్వ ఫలాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, జిల్లా వ్యవసాయ అధికారి జి. పుల్లయ్య, జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, పంచాయతీరాజ్ ఇఇ మహేష్ బాబు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పొలం బాట పట్టిన రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల

**మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు**

**మొదటిపేజీ తరువాయి**



అన్నారు. మంత్రి రఘునాథపాలెం మండలంలో శుక్రవారం పర్యటన సందర్భంగా మార్గమధ్యలో రజబ్ అలీ నగర్ గ్రామం లోని పొలాలను సందర్శించారు. బాదోత్ వీరన్న-విజయ లకు చెందిన పొలం వద్దకు వెళ్లి, ఏ పంట వేస్తున్నది, గతంలో ఎంత దిగుబడి వచ్చింది అడిగి తెలుసుకున్నారు. పత్తి, మొక్కజొన్నల పంటల సాగుకు ప్రత్యామ్నాయంగా పామాయిల్ సాగు చేపట్టాలని మంత్రి రైతులకు వివరించారు. మొక్కజొన్న సాగు చేస్తున్న రైతు పొలం వద్ద ఆగి పామాయిల్ సాగు చేయాలని రైతులకు అవగాహన కల్పించారు. తక్కువ పెట్టుబడితో దీర్ఘకాలం లాభాలు ఉంటాయని వివరించారు. మొక్కలు, డ్రిప్ పరికరాలు, ఎరువులు సబ్సిడీ సాయం అందిస్తామని పామాయిల్ సాగు తో రైతులకు మహర్దశ పడుతుందని మంత్రి వెల్లడించారు. ఆకాలవర్షాలు, రాళ్ళవానలు, చీడపీడలు, కోతులు, అడవి పందులతో ఇబ్బందులు ఉండవని, మందులు, ఖర్చులు తక్కువని అన్నారు. మంచి డిమాండ్ ఉందని, పండిన పంట మార్కెటింగ్ కి ఎలాంటి సమస్యలు లేవని తెలిపారు. గ్రామాల్లో నేతలు, ఉద్యాన శాఖ అధికారులు పామాయిల్ సాగు ప్రోత్సహించాలని మంత్రి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జి. పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ లో విజయం పై కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు



**వేంసూరు సూర్య మేజర్ న్యూస్**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ అత్యధిక భారీ మెజార్టీతో విజయం సాధించారు శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా వారు జూబ్లీహిల్స్ ఓటర్లకు పార్టీ విజయం కోసం కష్టపడిన నాయకులు కార్యకర్తలకు ఆ పార్టీ తరఫున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు మండల కేంద్రంలో మండల నాయకులు మహమ్మద్ పైజుద్దీన్ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి సీట్లు పంచుకొని సంబరాలు నిర్వహించారు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇదే విజయం కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు వేంసూరు మండల కాంగ్రెస్ నాయకుల తరపున సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు బట్టి విక్రమార్క తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద కు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో బొమ్మను పోయిన వెంకటేశ్వరరావు పుచ్చకాయల సత్యనారాయణ కొమ్మనపల్లి రాంబాబు నాగరాజు మల్లెల్లి చెన్నారావు తోట కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## విలువల తేనెపట్టు సరళ భాషకు ఆటపట్టు వేమన శతకం

## కల్లూరు యం ఈ ఓ పి నివేదిత



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ నవంబర్ 14 :**

మండలంలోని ప్రాథమిక పాఠశాల యన్ ఎస్ పీ కల్లూరు నందు వేమన శతక, లేఖన పోటీల కొరకు ఆషా స్వచంద సేవా సంస్థ ప్రచురించిన వేమన శతక ము పుస్తకాన్నీ మండలంలోని ప్రధానోపాధ్యాయులకు కల్లూరు యం ఈ ఓ పి నివేదిత శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులలో విలువలు, పఠన, లేఖన సామర్థ్యాలతో పాటు మాతృభాషపై పట్టు సాధించడానికి ఈ" వేమన శతకం" ఎంతగానో ఉపయోగ పడుతుంది అని తెలిపారు . త్వరలో మండల స్థాయిలో విద్యార్థులకు వేమన శతకం పద్య పోటీలు నిర్వహిస్తామని కాబట్టి పిల్లలకు పద్యాలు నేర్పించాలని కోరారు. అనంతరం ప్రధానోపాధ్యాయులకు సుమారు 400 వేమన శతక పుస్తకాలను అందించారు. ఈ కార్యక్రమంలో వేమన శతక పఠన కార్యక్రమ నిర్వహణా బాధ్యులు తుంబూరు సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యాయులు బి బాలాజీ నాయక్, దంతాల సుధాకర్, జి సుధీర్ కుమార్, కె శ్రీ లక్ష్మీ, వి నాగమణి, సీ హెచ్ అనిత నవీన్ రెడ్డి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నెహ్రూ జయంతి వేడుకలు



**వేంసూరు సూర్య మేజర్ న్యూస్**

భారత ప్రథమ ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి వేడుకలు గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ స్వాతంత్రానంతరం సుదీర్ఘకాలం ప్రధానమంత్రిగా పనిచేసే పంచవర్ష ప్రణాళికను తీసుకువచ్చి దేశాభివృద్ధి లో కీలకపాత్ర నెహ్రూ వహించారని తెలిపారు శాంతియుత పాలన అందించడంలో నెహ్రూ ముందున్నారని నేటి యువత ఆయనకు ఆదర్శం అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ పైజుద్దీన్ బొమ్మన బోయిన వెంకటేశ్వరరావు పుచ్చకాయల సత్యనారాయణ మల్లెల్లి చెన్నారావు బింగి సత్యం వాసన రాములు నాగరాజు పాల్గొన్నారు

## లైసెన్సు లేని హెూటల్‌కి జరిమానా



**సూర్యా ప్రతినిధి ఖమ్మం**

20వ డివిజన్, మమత రోడ్‌లోని కాకతీయ స్కూల్ పక్కన శుభంశ్రీ హెూటల్ నడుపుతున్న యజమాని రవీందర్ రెడ్డి కి, ట్రేడ్ లైసెన్సు లేకుండా హెూటల్ నిర్వహించడం, నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉపయోగించడం వలన రూ. 5,000/- జరిమానా నగరపాలక శానిటేషన్ అధికారులచే విధించబడింది. 2 కిలోల సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం చేసుకున్నారు. శానిటరీ సూపర్వైజర్ మాదాసు సాంబయ్య తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

మండల పరిధిలో కిష్టారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నాడు బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భారత మొదటి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు అనంతరం పాఠశాల విద్యార్థులచే స్వయం పాలన దినోత్సవం జరుపుకున్నారు .ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి చక్కటి ప్రతిభ కనపరిచి సాంస్కృతిక కార్యక్రమాల్లో డాన్సులు ఏకపాత్రాభినయ నాటికలు పాటలు తదితర అంశాల్లో విద్యార్థులు చక్కటి ప్రదర్శనలు చేశారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ వి ఎల్ రాంబాబు ఉపాధ్యాయులు సయ్యద్ సమద్ మహమ్మద్ రియాజుద్దీన్ ఆదిశేషకృష్ణ కనకదుర్గ రత్నారావు జి వి కళావతి ఫరీదా రెహ్మాన్ రాంబాబు శ్రీనివాస్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వి వి విద్యాలయంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

స్థానిక వి వి విద్యాలయం లో శుక్రవారం నాడు ఘనంగా బాలల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు తమకు ఇష్టమైన ఉపాధ్యాయుల వేష ధారణ తో తోటి విద్యార్థులకు విద్యాబోధన చేసినారు. అనంతరం విద్యార్థులు బాలల దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను తెలుపుతూ నేటి బాలలే రేపటి మన భారతదేశ భవిష్యత్తు అని జవహర్ లాల్ నెహ్రూ ఎల్లప్పుడూ అనేవారు అని ప్రత్యేకంగా పిల్లల కోసమే చిల్డ్రన్ ఫిల్మ్ సొసైటీను ప్రారంభించారు అని భారతదేశంలోని పిల్లల అభివృద్ధికి, వారి సంక్షేమానికి ఆయన చాలా కృషి చేశారు అని అందుకే ఆయన పుట్టిన రోజు నవంబర్ 14వ తేదీని మనం బాలల దినోత్సవంగా జరుపుకుంటూ ఉన్నాము అని అన్నారు. విద్యాలయ ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ అన్ని రంగాలలో ప్రపంచ దేశాలతో పోటీ పడడానికి భారతదేశం చాలా ప్రయత్నిస్తుంది. మరి అలా పోటీ పడాలి అంటే పునాదులు చాలా దృఢంగా ఉండాలి అని భారతదేశ భవిష్యత్తు కి పునాదులు ఇప్పుడు ఉన్న బాలలే అని అందరూ గుర్తు ఉంచుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా విద్యార్థులు ఆటపాటలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు

### -హర్షం ప్రకటించిన కట్ల రంగారావు టిపిసిసి ప్రధాన కార్యదర్శి



**వైరా సూర్య ఆర్ సి ::**

వైరాఅత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన జూబ్లీహిల్స్ బై ఎలక్షన్స్ నందు ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గుచూపి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించినందుకు జూబ్లీహిల్స్ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు ఒక ప్రకటనలోహర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిర్వహిస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథం పైపు నడిపిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనకు జూబ్లీహిల్స్ ప్రజలు పట్టం కట్టారని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, మంత్రులుమంత్రులు ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు ఎంతో కృషి చేశారని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విజయమని రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కూడా ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను సానుభూతిపరులను గెలిపించి రేవంత్ రెడ్డి ప్రజా పరిపాలనకు పట్టం కట్టి వారికి మరింత బలం చేకూర్చాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో బాలల దినోత్సవం



**సూర్య ప్రతినిధి ఖమ్మం**

బాలల దినోత్సవం సందర్భంగా శ్రీ చైతన్య ఒలింపి యాడ్ స్కూల్ నందు శుక్రవారం ఆటపాటలతో అలరించారు, స్వపరిపాలన దినంగా ప్రకటించి పిల్లలు ఉపాధ్యాయులుగా మారారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం జరిగింది. కార్యక్రమంలో ప్రిన్సిపల్ టీ. యల్.యన్. శర్మ, వైస్ ప్రిన్సిపల్ రామకృష్ణారెడ్డి, డీన్స్ కె.వి. ఆర్., ఎం. సత్యనారాయణ, హరినాథ్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# 17, 18 తేదీల్లో కవిత పర్యటన

**-జాగృతి జనంబాట పేరుతో ప్రజల వద్దకు...**
**-తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి నవీన్**
**-జాగృతి జనంబాట పోస్టర్ ఆవిష్కరణ**






ఖమ్మం సూర్య టౌన్ న్యూస్
ఈ నెల 17, 18 తేదీల్లో ఖమ్మం జిల్లాలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పర్యటన ఉంటుందని ఆ సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి పేర్కొన్నారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కవిత పర్యటన వివరాలు వెల్లడించారు. ఈ నెల 16న రాత్రికి మధిరకు కవిత చేరుకుంటారని తెలిపారు. 17న మధిరలో జనంబాట ప్రారంభమై సత్తుపల్లి, వైరాలో ముగుస్తుందన్నారు. 18న ఖమ్మం, పాలేరులో ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకుంటారన్నారు. 18న ఖమ్మంలో మేధావులతో, తెలంగాణ ఉద్యమ కారులతో కవిత సమావేశమవుతారని తెలిపారు. అనంతరం కళాకారులతోనూ మమేకమవుతారన్నారు. అదే సందర్భంగా తన దృష్టికి వచ్చిన పలు సమస్యలను ప్రెస్‌కాన్ఫరెన్స్‌లో వివరిస్తారన్నారు. కవిత పర్యటనను విజయవంతం చేయాలని జిల్లాలోని తెలంగాణ విద్యావంతులు, ఉద్యమకారులు, మహిళలను కోరుతున్నామన్నారు. అనంతరం జనంబాట పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ మీడియా సమావేశంలో తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షురాలు గట్టు కరుణ, ఐటి విభాగం కార్యదర్శి శశిధర్ రాష్ట్ర కార్యదర్శి కిషన్ నాయక్, అనిత చౌదరి, మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి మాధవి పాల్గొన్నారు.

## శ్రీచైతన్య స్కూల్, మామిల్లగూడెం బ్రాంచ్‌లో ఘనంగా పిల్లల దినోత్సవ వేడుకలు






ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్
శ్రీ చైతన్య స్కూల్, మామిల్ల గూడెం బ్రాంచ్‌లో పిల్లల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నెహ్రూ గారి చిత్రపటానికి నివాళులు అర్పించి కార్యక్రమాలు ప్రారంభించారు. పిల్లలు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అందర్నీ అలరించాయి.ప్రీ ప్రైమరీ విద్యార్థులు ఫ్యాన్సీ డ్రెస్సెస్‌లో అందరినీ ఆకర్షించారు. ప్రైమరీ విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. విద్యార్థుల కోసం వివిధ రకాల ఆటలను నిర్వహించగా, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు విలువైన సందేశాలు అందించి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చేతన్, ప్రిన్సిపాల్ నీరజ, హై స్కూల్ డీన్ ఉమా, ప్రైమరీ ఇన్‌ఛార్జ్ రేణుక, ప్రీ ప్రైమరీ ఇన్‌ఛార్జ్ గీత, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# వంశి ఉపనయన వేడుక

**-గాయత్రి మంత్రోపాసన**
**-యజ్ఞో పవిత ధారణ**





వైరా సూర్య ఆర్ సి ః
వైరాలోని శ్రీ దత్త సాయి కళ్యాణ మండపంలో మానాల వంశీకి ఉపనయనం గాయత్రి మంత్రోపాసన యజ్ఞోపధారణ నిర్వహించారు. ఉదయం 11:34 నిమిషాలకు ఆచార్యులు మంత్రోచ్ఛారణతో ఉపనయన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఉపనయనం విశిష్టత తెలియజేస్తూ ఉపనయనం చేయించే అధికారం ముందుగా తండ్రికి లేనిచో అన్నకి దాయాదులకు సగోత్రికులకు ఉంటుందని ఉపనయనం చేయించే వ్యక్తిని ఆచార్యుడిగా వ్యవహరిస్తారని ఉపనయన సమయంలో వటువునకు ఆచార్యుడు గాయత్రి మంత్రోపాసన చేస్తాడని యజ్ఞోపవీత ధారణ సమయాల్లో ఐదుగురు బ్రహ్మచర్యం పూజించటం పసుపు బట్టలు ఇవ్వడం ఆచారం అని తెలిపారు బ్రహ్మదేవునికి సహజంగా లభించిన మొదట పుట్టినది అయిన ఈ పవిత్ర యజ్ఞ ఉపవితాన్ని నేను ధరిస్తున్నానని ఈ యజ్ఞం ఉపవితం నాకు తేజస్సు బలం దీర్ఘాయుష్షు నిర్మలత్వం పుష్టిని ఇచ్చుగాక అని వటువు మంత్రుపూర్వంగా చెప్పించారు అనంతరం వటువుకు గాయత్రి మంత్రం వివరించి యజ్ఞోపవేత ధారణ నిర్వహించారు అనంతరం కుటుంబ సభ్యులు బంధువులు కలిసి వంశీని శనివారం జరుగు వివాహ మహోత్సవమునకు మంగళస్థానం నిర్వహించారు మానాల వెంకటేష్ పుష్పలత దంపతుల ఆధ్వర్యంలో ఉపనయన మంగళ స్థానాల కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మేనమామలైన మిట్ట పల్లి సత్యంబాబురాజ్యలక్ష్మి మిట్టపల్లి నాగేశ్వరరావు అరుణ మిట్టపల్లి నరసింహారావు సుధ దంపతులు పసుపు పచ్చని అక్షింత లతోవంశీని ఆశీర్వదించారు. రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ ఎఫ్ సి చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు వైరా వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు మణికు మారి దంపతులు దిశ కమిటీ మాజీ సభ్యులు కట్టా కృష్ణార్జునరావ్ స్వరూప రాణి దంపతులు మిట్టపల్లి విజయ్ సౌమ్య దంపతులు మిట్టపల్లి కిరణ్ కుమార్ రాజ్యలక్ష్మి దంపతులు నూకల శ్రీనివాసరావు వాణిశ్రీ దంపతులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు





# జిల్లాలో 882 చెరువులు....

## 3.48 కోట్ల చేప పిల్లలు

**-మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం చర్యలు**
**-జిల్లా మత్స్యశాఖాధికారి జీ.శివప్రసాద్**



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్
జిల్లాలో మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా మత్స్యశాఖాధికారి జీ.శివప్రసాద్ పేర్కొన్నారు. మండలం లోని చెరువుమాధారం చెరువు లో శుక్రవారం చేప పిల్లలను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జిల్లాలోని మత్స్యకారుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.జిల్లా వ్యాప్తంగా 882 చెరువులలో 3.48 కోట్ల చేప పిల్లలను వదిలేందుకు కార్యచరణ ను రూపొందించినట్లు తెలిపారు.ఇప్పటి వరకు 202 చెరువులలో 65 లక్షల చేప పిల్లలను వదిలినట్లు తెలిపారు.కట్ల,రవ్వు, మరిగాల చేప పిల్లల రకాలు అందిస్తున్నట్లు తెలిపారు.మత్స్యకారుల ఆర్థిక స్వాలంభన సాధించేదుకు ప్రభుత్వం చేప పిల్లలను అందిస్తున్నట్లు తెలిపారు. నేలకొండపల్లి చెరువులో 5.34 లక్షల పిల్లలను వదిలినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారులు కోటేశ్వరరావు,భాను ప్రసాద్, చెరువు మాదారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు ఎండి ఖాసిం,ఉపాధ్యక్షుడు ధరావత్ రాధాకృష్ణమూర్తి, డైరెక్టర్లు బలరాం,శేషయ్య, మస్తాన్,రోశయ్య,వీ శ్రీను పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విజయోత్సవ సంబరాలు..

**-ఘనంగా నిర్వహించిన ఏదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు, ఖమ్మం రూరల్ కాంగ్రెస్ నాయకులు.**
**-ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విజయోత్సవ సంబరాలు**



ఖమ్మం (సూర్య బ్యూరో):
ఘనంగా నిర్వహించిన ఏదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు. రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కృషి ఫలితంగా శుక్రవారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీ తో గెలుపుని ఖమ్మం జిల్లా ఏదులాపురం కాంగ్రెస్ నాయకులు మరియు పొంగులేటి అభిమానులు టపాసులు కాల్చి, స్వీట్స్ పంచి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు, ఏదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు మరియు అభిమానులు అధిక సంఖ్య లో పాల్గొని నవీన్ యాదవ్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ నాయకులు మండల అధ్యక్షులు కళ్లెం వెంకట్ రెడ్డి, మద్ది వీరారెడ్డి , అంబటి సుబ్బారావు, ఏటుకూరి సుధాకర్, వెంపటి సురేష్ , వెంపటి రవి, అశోక్ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి.నాగమణి, గార్ల రాజశేఖర్ ,మాజీ ఉప సర్పంచ్ బత్తుల ప్రసాద్ బత్తుల వెంకన్న ,బత్తిని యాలాద్రి, ఆడెపు ఆంజనేయులు ,బత్తుల కిరణ్ ,కొండం అంజి ,బత్తిని మహేష్ రుద్ర వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం 15 నవంబర్ 2025

# త్రివేణి అంగరంగ వైభవంగా బాలల దినోత్సవం

**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**







జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని త్రివేణి పాఠశాలలో నిర్వహించిన వేడుకలు విద్యార్థుల హర్షాతిరేకలతో అంబరాన్ని అంటాయి. ఈ కార్యక్రమంలో భాగంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో బాలల ఫ్యాన్సీ డ్రెస్సు అలాగే నృత్య ప్రదర్శనలు ఆద్యంతం రమణీయంగా సాగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి గారు మాట్లాడుతూ నేటి బాలలే భవిష్యత్తు భారత నిర్మాతలని, వారి సర్వతోముఖాభివృద్ధి జాతి అభివృద్ధి అని అందుకు త్రివేణి పాఠశాల ఎల్లప్పుడూ తన వంతుగా కృషి చేస్తుందని అన్నారు. ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ గారు మాట్లాడుతూ బాలల ఔన్నత్యం కోసం శ్రమించడానికి త్రివేణి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని, ఆ మార్గంలోనే విద్య ప్రణాళిక రచించబడిందని అందుకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం విద్యార్థులకు స్వీట్ పంచి పెట్టి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# వైరావిద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్‌గా వి.చిన్న బాబు రావు బాధ్యతలు స్వీకరణ

**వైరా రూరల్ (సూర్య న్యూస్):-**



వైరా విద్యుత్ శాఖ డివిజన్ ఇంజనీర్గా వి. చిన్నబాబురావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారులకు,నాణ్యమైన విద్యుత్ అందించడానికి కృషి చేస్తాను అని తెలియపరిచినారు. ఇదే స్థానంలో పనిచేస్తున్న బి.శ్రీనివసరావు కొత్తగా ఏర్పడిన మధిర డివిజన్ కు బదిలీ అయినారు. అదేవిధంగా ఇంత వరకు సహకరించిన్న ప్రతి ఒక్కరు కు ధన్యవాదములు తెలిపినారు ఈ కార్యక్రమంలో ఎన్.రామారావు డిఈ ఖమ్మం,వైరా ఏడీఈ. కిరణ్ కుమార్,ఏఈఎస్.పి.సుందర్ కుమార్,పి.వెంకట సాయి మరియు డివిజన్,అకౌంట్ స్టాఫ్,ఓ%డ%మ్ స్టాఫ్ శుభాకాంక్షలు తెలియ పరిచ్చినారు.

# 18న నాయి బ్రాహ్మణుల వనమహోత్సవం

**-నాయి బ్రాహ్మణ కుల బంధువులారా.. వేలాదిగా తరలిరండి**
**-నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక ఖమ్మం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ నాయి**
**-ఆత్మీయత, అనురాగాలకు వేదికగా నాయి బ్రాహ్మణల కార్తీకమాస వనసమారాధన**
**-ఆధ్యాత్మిక, ఆహ్లాదం, ఐక్యమత్యమే లక్ష్యంగా కుటుంబ సమేతంగా తరలిరావాలి**
**-ఉద్యోగ సంఘ నాయకులు దేవరకొండ సైదులు**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

ఆత్మీయత, అనురాగాలకు వేదికగా ఈనెల 18న మంగళవారం ఖమ్మం నగరం గొల్లగూడెం రోడ్డులో గల చెరుకూరి వారి మామిడితోటలో నాయి బ్రాహ్మణుల కార్తీకమాస వనసమారాధన కార్యక్రమాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయి బ్రాహ్మణులు కుటుంబ సమేతంగా తరలివచ్చి విజయవంతం చేయాలని నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక ఖమ్మం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ నాయి, ఉద్యోగ సంఘ నాయకులు దేవరకొండ సైదులు నాయి, మాజి మార్కెట్ వైస్ చైర్మన్ కొలిపాక బాబురావు పిలుపునిచ్చారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... ఆధ్యాత్మికత, ఆహ్లాదం, ఐక్యమత్యమే లక్ష్యంగా నవంబర్ 18న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నాయి బ్రాహ్మణులందరూ ఒక కుటుంబంగా ఒక దగ్గరకు రావడం గొప్ప ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలి అన్నారు. ఇది భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ సంవత్సరం మొదలుకొని ప్రతి సంవత్సరం జరిగే వనమహోత్సవాలు నాయి బ్రాహ్మణుల అభివృద్ధికి వేదిక అవ్వాలని పిలుపునిచ్చారు. ఈ వనమహోత్సవంలో పిల్లలు, మహిళలు, యువత పాటలు, ఆటలు, కేరింతలతో మంగళవారం సరదాగా గడిచిపోయి వచ్చే ఐదు వేల మంది నాయి బ్రాహ్మణులకు శాశ్వతంగా గుర్తుండాలన్నారు. నాయి బ్రాహ్మణులు ప్రతి ఒక్కరూ ఇది నా కుటుంబ వనమహోత్సవం అనుకొని ప్రతి ఒక్కరిని తరలించేందుకు, మన బలం, మన ఐక్యతను చాటి చెప్పాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఉద్యోగ సంఘ నాయకులు జిడుగు వెంకటరామకృష్ణ, జిల్లా నాయకులు నంద్యాల నరసింహారావు, రావులపాటి శ్రీనివాస్, సంఘం గౌరవ సలహాదారులు సూత్రాల శ్రీనివాసరావు నాయి, దోమకొండ నాగేశ్వరరావు నాయి, వర్కింగ్ ప్రెసిడెంట్ లు తుపాకుల కృష్ణ నాయి, శ్రీరాముల సైదులు నాయి, శ్రీపతి రామనాథం నాయి, కొలిపాక రాఘవేంద్రరావు నాయి, సహాయ కార్యదర్శి సురభి సందీప్ నాయి, కోశాధికారి అద్దంకి పాపారావు నాయి, ప్రచార కార్యదర్శి చిట్యాల సైదాబాబు నాయి, స్టీరింగ్ కమిటీ సభ్యులు గరిడేపల్లి నవీన్ నాయి, సభ్యులు మాదారపు భిక్షం నాయి పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణం తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుంది

**-పిల్లలను స్వేచ్ఛగా వివక్షతరహితంగా పెంచాలి.**
**-"స్మార్ట్ కిడ్జ్ చిల్డ్రన్స్ డే" వేడుకలలో జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి శ్రీరామ్.**









**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**

సమాజ నిర్మాణం తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుందని స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శుక్రవారం జరిగిన బాలల దినోత్సవ వేడుకలలో జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి శ్రీరామ్ తెలియజేశారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య పర్యవేక్షణలో జరిగిన చిల్డ్రన్స్ డే వేడుకలలో తొలుత భారత దేశ ప్రథమ ప్రధానమంత్రి చాచా నెహ్రూ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి శ్రీరామ్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను స్వేచ్ఛగా వివక్షత రహితంగా పెంచాలని కోరారు. పిల్లలను సమాజ రుగ్మతల పట్ల నిత్యం అవగాహన కల్పించి చైతన్యం పెంచాలని తెలియజేశారు. స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో చిన్నారులకు పలు రకాల పోటీలను నిర్వహించి ప్రోత్సహించడం అభినందనీయం అన్నారు. తాను చిన్నప్పుడు స్టేజ్ పైకి వెళ్లిన సందర్భాలు లేవని కానీ ఈ పాఠశాలలో చిన్నారులు అవలీలగా స్టేజిపై అనర్గళంగా మాట్లాడడం, పలు పోటీలలో పాల్గొనడం, లఘు నాటికలలో తమ ప్రావీణ్యాన్ని చూపించడం అద్భుతం అని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు గుడ్ టచ్ బాడ్ టచ్ లపై అవగాహన కల్పించి ప్రవర్తించే విధానాన్ని నేర్పాలని కోరారు. పాఠశాల కరెస్పాండెంట్ చింత నిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులను అన్ని రంగాలలో



స్వతంత్రంగా నేర్చుకునే విధంగా ప్రోత్సహిస్తున్నామన్నారు. చిల్డ్రన్స్ డే తో పాటు జాతీయ పర్వ దినాల నిర్వహణ, పిక్నిక్లు, ఇన్నోర్ సైన్స్ ఎక్స్పోలు నిర్వహణ వివిధ పోటీలలో ప్రోత్సహించడం, తదితర అన్ని కార్యక్రమాలలో విద్యార్థులు అందరిని వెన్నంటి ప్రోత్సహిస్తున్నామని అందుకే తల్లిదండ్రుల విద్యార్థులు తమ పాఠశాలకు సంపూర్ణ సహకారాన్ని అందిస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు స్టేజిపై లఘు నాటికలను నటనా నైపుణ్యంతో ప్రదర్శించి అబ్బురపరిచారు. 150 మంది విద్యార్థులు సమాజంలోని పలు అంశాలను ప్రస్తావిస్తూ ఫాన్సీ డ్రెస్ పోటీలో పాల్గొన్నారు. పలు రకాలు నృత్యాలు పాఠశాల ప్రాంగణాన్ని హోరెత్తించాయి. పోటీల అనంతరం గెలుపొందిన విజేతలకు జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి శ్రీరామ్, పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్యలు బహుమతులు ప్రధానం చేశారు. బాలల దినోత్సవ వేడుకలతో పాఠశాల ప్రాంగణం అంతా ఆనంద ఉత్సవాలతో, కోలాహాలంగా మారింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు తదితరులు పాల్గొన్నారు. సమాజ నిర్మాణం తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుంది.

# రెజొనెన్స్ శ్రీనగర్ "బాలల దినోత్సవం విద్యార్థుల పిక్నిక్"






**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**
స్థానిక శ్రీనగర్‌కాలనీలోని రెజొనెన్స్ స్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విద్యార్థుల విహారయాత్ర కార్తీకమాస వనసమారాధనను పాఠశాల డైరెక్టర్స్ కొండా శ్రీధర్‌రావు కొండా కృష్ణవేణి విద్యార్థుల కేరింతల నడుమ భక్తి ప్రవత్తులతో ఘనంగా ప్రారంభించి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను, మానసికోల్లాసాన్ని పెంపొందించే ఉద్దేశ్యంతో చెరుకూరి గార్డెన్స్‌లో విహారయాత్రను నిర్వహించామని, కార్తీక మాసంలో ఇలాంటివి ఏర్పాటుచేయడం ఎంతో సంతోషాన్ని ఇస్తుందని, విద్యార్థులను తరగతి గదులకే పరిమితం చేయకుండా శారీరక, మానసిక ఉల్లాసం కోసం, కలసిమెలసి ఉండటం, ప్రకృతిని ఆరాధించటం వంటి విషయాలపై అవగాహన కల్పిస్తూ ప్రత్యక్ష అనుభూతి కోసం రెజొనెన్స్ స్కూల్ వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలియజేస్తూ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా బాలల దినోత్సవం ప్రాముఖ్యతను చాచా నెహ్రూ జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కొండా కృష్ణవేణి పాల్గొని, మాట్లాడుతూ రెజొనెన్స్ స్కూల్ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా నాణ్యమైన విద్యతోపాటు పిక్నిక్‌లు, ఫీల్డ్ ట్రిప్ వంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ నిరతంరం మంచి ప్రణాళికలతో విద్యార్థులను విజ్ఞానవంతులుగా చేస్తున్నామని తెలియజేస్తూ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఉపాధ్యాయులు చిన్నారులకు వివిధ రకాల క్రీడలను నిర్వహించారు. స్వేచ్ఛా ప్రపంచంలోకి అడుగుపెట్టిన పిల్లలు ఉత్సాహంతో కేరింతలు కొట్టారు. పిల్లలు ప్రదర్శించిన నృత్యాలతో, ఆటపాటలతో, కార్యక్రమం ఆద్యంతం ఆనందభరితంగా, ఎంతో ఉల్లాసంగా సాగింది. ఆటలలో గెలిచిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.వి.ఆర్. మురళీ మోహన్ ఉపాధ్యాయులు, ఉపాధ్యేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్‌ఆధ్వర్యంలో షుగర్ బీపీ పరీక్షలు



**వైరా సూర్య ఆర్సీః**
ప్రపంచ డయాబెటిక్ సందర్భంగా వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో షుగర్ బీపీ పరీక్షలు నిర్వహించారు శుక్రవారం ఉదయం 6 గంటలకు వైరా మున్సిపాలిటీ పరిధిలోని సోమవారం గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా పర్మినెంట్ ప్రాజెక్టు ద్వారా నిర్మించిన కమ్యూనిటీ హాల్ గ్రంథాలయంలో 42 మంది మహిళలకు వృద్ధులకు షుగర్ బీపీ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ దారెల్లి పవిత్ర కుమారి మాట్లాడుతూ మధుమేహం వ్యాధి ఏ ఒక్క వయసుకు పరిమితం కాదని మంచి అలవాట్లు ద్వారా ఇది కంట్రోల్ అవుతుందని డయాబెటిస్ వ్యాధి కాదని ప్రజలందరూ సరైన అవగాహన ఉండాలని దీంతో జీవనశైలిలో మార్పులు పాటించాలని తెలిపారు ప్రతిరోజు మంచి అలవాట్లు వాకింగ్ ద్వారా బీపీని కూడా నియంత్రించవచ్చు అని ఆమె తెలిపారు సోమవారం గ్రామాల్లో లయన్స్ క్లబ్ వారి చేసిన సేవా కార్యక్రమాలు మరువ లేనివని అన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలోఐదు లక్షల రూపాయలు పైగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ గ్రంథాలయం అంగన్వాడి కేంద్రానికి ఇనుప బీరువా మరియు వృద్ధులకు దుప్పట్లు ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు బుక్స్ మెటీరియల్స్ మరియు మరియు ఆర్థిక సహాయం నిరుపేదలకుఆర్థిక సహాయం అందించారని ఈ సందర్భంగా తెలిపారు. డాక్టర్ కాపా మురళీకృష్ణ గ్రామీణ ప్రాంతాలు గుర్తుంచుకొని మండలంలో అనేక మౌనిక సదుపాయాలు విద్యార్థులకు చదువు నిమిత్తం ఆర్థిక సహాయం అందించారని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఏడు నూతల బుచ్చి రామారావు లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు క్లబ్ పూర్ణ కంటి దాసు పోశం శ్యామ్ కుమార్ పాల్గొన్నారు.

# ఘనంగా స్వయంపాలన దినోత్సవం




**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
భారతదేశ మొట్టమొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రేమిడిచర్లలో స్వయంపాలన దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు . విద్యార్థులే ఉపాధ్యాయులుగా, పాత్రధారణ చేసి పాఠశాల బాధ్యతలను చేపట్టారు. తరగతులను బోధించడం, హాజరు నమోదు చేయడం, క్రమశిక్షణ, పర్యవేక్షణ, పాఠశాల నిర్వహణ చేపట్టారు. అదేవిధంగా,మీనవోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీమోహన్రావు, చొప్పకట్లపాలెం ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బాలల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రేమిడిచర్ల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, వై. వెంకట్రామిరెడ్డి, ఐ. పుల్లమ్మ, పి .రాంబాబు, ఎం. సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన శెట్టి దంపతులు



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**
రాపర్తి నగర్ వాస్తవ్యులు ఏటుకూరి కోటేశ్వరరావు-ప్రభావతి దంపతుల కుమారుడు రాజేంద్ర ప్రసాద్-కావ్య చరతల వివాహం స్థానిక వాసిరెడ్డి కళ్యాణ మండపం నందు జరిగింది.. ఈ వివాహ కార్యక్రమానికి హాజరయ్యి నూతన దంపతులను ఆశీర్వదించిన కాంగ్రెస్ జిల్లా నాయకులు శెట్టి రంగారావు దంపతులు..

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ధ్యేయం

## -కె. రాంనారాయణ, -ఐజెయులో చేరిన మాధవ్




**: ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**
జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా టియుడబ్ల్యూజె (ఐజెయు ) పని చేస్తుందని -టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ తెలిపారు. అక్రిడెషన్లు, హెల్త్ కార్డుల -విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తుందని ఆయన ఆరోపించారు. సీనియర్ జర్నలిస్టు వై. మాధవరావు -శుక్రవారం తన అనుచరులతో కలిసి టియుడబ్ల్యూజె (ఐజెయు) లో చేరారు. ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయనకు టియుడబ్ల్యూజె (ఐజెయు) బాధ్యులు సంఘ సభ్యత్వాన్ని అందించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాంనారాయణ మాట్లాడుతూ త్వరలో అక్రిడేషన్లు, హెల్త్ కార్డుల సాధనకు పోరాట కార్యాచరణ రూపొందించనున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే పలువురు జర్నలిస్టులు అనారోగ్యంతో మృత్యువార్త పడ్డారని అన్ని కార్పోరేట్ ఆసుపత్రుల్లో క్యాష్ లెస్ వైద్యం అందించేవిధంగా జర్నలిస్టులకు హెల్త్ కార్డులను జారీ చేయడంతో పాటు ప్రస్తుత గడువు ముగిసేలోగా అక్రిడేషన్లు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు. జర్నలిస్టు హౌజింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, నగర అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాస్, కార్యదర్శి జనార్ధన్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నామ పురుషోత్తం, సంఘ బాధ్యులు ఏలూరి వేణుగోపాల్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# నవీన్ యాదవ్ గెలుపు పట్ల ముళ్ళపాటి హర్షం



**వైరా రూరల్ (సూర్య న్యూస్):-**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలవడం పట్ల వైరా మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు కాంగ్రెస్ నాయకులు హర్షం తెలిపారు .తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి, తుమ్మల నాగేశ్వరావు, ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో పాటు రాష్ట్ర మంత్రివర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి జూబ్లీహిల్స్ ఓటర్లకు కాంగ్రెస్ పార్టీని గెలిపించారు పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

# ఇంత..దారుణమా



- వ్యక్తిని ఢీ కొట్టి పరారైన ఇసుక లారీ
- హుటాహుటిన ఆస్పత్రికి తరలింపు
- ప్రాణాలు పోతున్నా.. పట్టించుకోరా
- నిద్ర నటిస్తున్న అధికారులు

11లో

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com



భద్రాద్రి కొత్తగూడెం
శనివారం 15 నవంబర్ 2025

## ఆర్యవైశ్యుల కలల సింహస్వప్నం
# పొద్దుటూరి నాగేశ్వరరావు



- పూరిగుడిసె స్థాయి నుంచి పురప్రముఖుడిగా ఎదిగిన వైనం
- ప్రజాసేవ, ఫెర్టిలైజర్ వ్యాపారరంగంలో ఎంతో మందికి ఆదర్శప్రాయుడు
- ధృఢ సంకల్పంతో కాలినడక నుంచి మార్కెట్లో బెంజ్ కొనేస్థాయి వరకు ఎదిగిన వైనం
- యుక్తవయస్సు నుంచే సేవా కార్యక్రమాలు కరోనా కష్టకాలంలో తారాస్థాయికి
- తనను నమ్ముకున్న వారికోసం కడవరకు నడిచే నైజం పొద్దుటూరి సొంతం
- ప్రముఖ వ్యాపార దిగ్గజం పొద్దుటూరి నాగేశ్వరరావుపై సూర్య ప్రత్యేక కథనం

**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)**

ప్రతిమనిషి జీవితంలో కష్టాలు సహజంగానే ఉంటుంటాయి. కానీ ఆకష్టాల కడలి ఈదలేక జీవితాన్ని సక్రమ మార్గంలో ఉన్న తస్థాయికి ఎదగాలనే తమ సంకల్పాన్ని కోల్పోయి అగమ్యగోచర స్థితికి చేరుకుని ఇబ్బందులు పడుతున్న కుటుంబాల కథలు అనేకం. ఇలాంటి వారందరికీ జీవితం అంటే కష్టసుఖాలతో కూడిన అద్భుత ప్రయాణమని మన సంకల్పం బలమైనదైతే ఎంతటి కష్టాలైన మనల్ని ఏవీ చేయలేవని చదువు లేకున్నా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని నిరూపిస్తున్నారు ఇల్లందు పట్టణానికి చెందిన ప్రముఖ ఫెర్టిలైజర్ వ్యాపారి, ఆర్యవైశ్య ముద్దుబిడ్డ, యువనేత పొద్దుటూరి నాగేశ్వరరావు. మిగతా 9లో



## డ్రగ్స్ వాడకం
# క్షమించరాని నేరం



- జిల్లా జడ్జి పాటిల్ వసంత్
- జనసంద్రంలా సాగిన "చైతన్యం - డ్రగ్స్ పై యుద్ధం" ముగింపు ర్యాలీ

**కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు నెల రోజులుగా నిర్వహించిన "చైతన్యం – డ్రగ్స్‌పై యుద్ధం" అవగాహనా కార్యక్రమాలు శుక్రవారం అట్టహాసంగా ముగిశాయి. ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు అక్టోబర్ 15 నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా ఉధృతంగా కొనసాగాయి. చివరి రోజు కొత్తగూడెం పట్టణంలోని లక్ష్మీదేవిపల్లి మార్కెట్ యార్డ్ నుంచి ప్రకాశం స్టేడియం వరకు భారీ ర్యాలీ నిర్వహించగా, స్థానికులు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రకాశం స్టేడియంలో జరిగిన ముగింపు సభలో వేలాది మంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు అందించిన సాంస్కృతిక కార్యక్రమాలు మిగతా 8లో





## సెల్ ఫోన్‌కు బానిసవుతున్న
# బాల్యం...



- నేటి బాలలే రేపటి పౌరులు
- సెల్ ఫోన్ యుగంలో చిన్నారులు
- బాలల దినోత్సవంను పురస్కరించుకొని సూర్య దినపత్రిక అందిస్తున్న ప్రత్యేక కథనం...

**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**

చందమామ రావే.. జాబిల్లి రావే.. కొండెక్కి రావే.. గోగిపూలు తేవే.. అంటూ చందమామను చూపిస్తూ తల్లులు వారి చంటి బిడ్డలకు గోరుముద్దలు తినిపించే రోజులు పోయాయి.. ప్రస్తుత ఆధునిక యుగంలో యాపిల్ రావే... ఐఫోన్ రావే.. మా పిల్లవాడితో ఆడుకోవే.. గూగుల్ తో రావే మా చంటి బిడ్డకు.. అందించేవి అంటూ ప్రస్తుత యుగం తల్లిదండ్రులు చేస్తున్న అలవాటు భవిష్యత్తులో త్రీవ రూపం దాల్చి, బాల్యం మొత్తం సెల్ కు బానిసలుగా చేస్తుంది. తిండి లేకపోయినా ఉంటున్నారు కానీ 10 నిమిషాలు సెల్ ఆగిపోతే ప్రాణం పోయినట్టు నేటి సమాజం తయారైంది.. నేటి తరంలో ఏడాది చంటి బిడ్డ మొదలుకొని మిగతా 8లో



## మంత్రి తుమ్మలకి జన్మదిన శుభాకాంక్షలు
# తెలిపిన బండి భాస్కర్

**అశ్వారావుపేటఆర్ సి, సూర్య (మేజర్ న్యూస)**

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు కాంగ్రెస్ యువ నాయకుడు బండి భాస్కర్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రి ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తూ, వ్యవసాయ రంగం అభివృద్ధికి కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. మంత్రికి మరింత ఆరోగ్యం, ఆయురారోగ్యాలు కలగాలని, ప్రజాసేవలో మరిన్ని ఉన్నత స్థాయిలు చేరాలని భాస్కర్ ఆకాంక్షించారు.



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయకేతనంపై ఆనందోత్సవాలు

అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయాన్ని సాధించినందుకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా బిక్షమయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పలు సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన జూబ్లీహిల్స్ ఓటర్లు శాసనసభ అభ్యర్థి నవీన్ యాదవుని సుమారు 25వేల భారీ మెజార్టీతోని గెలిపించినందుకు మండల కాంగ్రెస్ పార్టీ తరపున ప్రత్యేకంగా అభినందనలు తెలియ జేశారు.ప్రజలు ఇచ్చిన ఈ తీర్పు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంచి పాలనకు నిదర్శనం అని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మరింత బలప డుతుందనిఇంకో పది సంవత్స రాలు కూడా రేవంతన్న నాయక త్వంలో కాంగ్రెస్ పాలన కొనసా గుతుందని అన్నారు.ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గది కేశవరెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ వాడకం క్షమించరాని నేరం

(మొదటిపేజీ తరువాయి)

ఆకట్టుకున్నాయి.

**-డ్రగ్స్ వాడకం క్షమించరాని నేరం- జిల్లా జడ్జి పాటిల్ వసంత్**

జిల్లా జడ్జి పాటిల్ వసంత్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నియంత్రణ చట్టం ఎంతో కఠి నమైందని వివరించారు. డ్రగ్స్ తయారీ, సరఫరా, విక్రయం, వాడకం క్షమించరాని నేరం అని, నేరం రుజువైతే కఠిన కారాగార శిక్షలు, భారీ జరిమానాలు విధిస్తామని యువతకు సూచించారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో న్యాయ వ్యవస్థ ఎల్లప్పుడూ పోలీ సులకు, ప్రజలకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

**-డ్రగ్స్ లేని సమాజమే అభివృద్ధికి బలం- కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ డ్రగ్స్ సమస్య కేవలం చట్ట అమలు వ్యవస్థదేని కాదని, ఇది సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ప్రధాన అవరోధమని తెలిపారు. ఎస్పీ సారథ్యంలో నెలరోజుల పాటు విజయవం తంగా సాగిన అవగాహనా కార్యక్రమాలను ప్రజల్లో విస్తృతంగా చైతన్యం కలిగించని తెలిపారు. విద్యా సంస్థలు, హాస్టళ్లలో ప్రత్యేక నిఘా అవసరమని, అనుమానాస్పద కార్యక లాపాలపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అధి



కారులు నిర్భయంగా సమాచారమివ్వాలని కోరారు. యువత డ్రగ్స్‌కు బానిసలు కాకుండా క్రీడలు, కళలు, సాంస్కృతిక కార్యక్రమాలు వంటి సానుకూల మార్గాల్లో పాల్గొనాలని సూచించారు. డ్రగ్స్‌కు బారిన పడిన వారికి చికిత్స, పునరావాస సౌకర్యాల కోసం జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు.

**-డ్రగ్స్ వ్యతిరేక పోరాటం-ప్రజలందరి బాధ్యత: ఎస్పీ రోహిత్ రాజు**

ముగింపు సభలో ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ డ్రగ్స్ వాడకం వ్యక్తిగత సమస్య కాదని, ఇది సామాజిక రుగ్మత అని పేర్కొన్నారు. డ్రగ్స్ రహిత భద్రాద్రి కోసం ప్రతి పౌరుడూ బాధ్యతగా వ్యవహరించాలని పిలు పునిచ్చారు. జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాలు, విద్యాసంస్థల్లో పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహనా కార్య క్రమాలకు ప్రజలు విశేషంగా స్పందించినట్లు చెప్పారు.డ్రగ్స్‌కు సంబంధించిన సమాచా రాన్ని నిర్భయంగా పోలీసులకు అందించాలని కోరుతూ, భవిష్యత్తులో కూడా ఈ కార్యక్ర మాన్ని కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్ర మంలో పాల్గొన్న విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులతో పాటు జిల్లా అటవీ అధికారి కృష్ణగౌడ్, అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ట్రాన్స్‌పోర్ట్ అధికారి వెంకటరమణ, సూపరింటెండెంట్ జానయ్య, మున్సిపల్ కమిషనర్ సుజాత, డిఎస్పీలు రెహమాన్, చంద్రభాను, రవీందర్ రెడ్డి, సతీష్ కుమార్, మల్లయ్య స్వామి, అశోక్, సత్యానారా యణ తదితరులు పాల్గొన్నారు.

# సెల్ ఫోన్‌కు బానిసవుతున్న బాల్యం...

(మొదటిపేజీ తరువాయి)

వృద్ధుల వరకు సెల్ బారినపడని వారు లేదంటే పరిస్థితి ఎంత దారుణంగా మారింది అర్థం చేసుకోవచ్చు. ముఖ్యంగా పిల్లలపై పెను ప్రభావాన్ని చూపిస్తుంది. ఒకప్పుడు అనురాగాలు ఆప్యాయతలతో గడిచిన బాల్యం నేడు మారుతున్న సాంకేతికతతో అన్ని రకాల ఆప్యాయతలను కోల్పోతుంది. టీవీలు, స్మార్ట్ ఫోన్లు వీడియో గేమ్స్ ఇలా ఎన్నో ఆధునిక సాంకేతిక పరిక రాలు నేటి చిన్నారులకు కాలక్షేపంగా మారుతున్నాయి. ఒకప్పుడు ఉద్యోగరీత్యా వ్యాపార రీత్యా తల్లిదండ్రులు ఇతర ప్రాంతాలకు వెళితే సాయంత్రానికి పిల్లల కోసం ఇంటికి వచ్చేవారు నేడు ఎటు వెళ్లిన ఫోన్లో వీడియో కాలింగ్ ద్వారా మాట్లాడి దూరంగా ఉంటున్నారు. ఒక రకంగా మాట్లాడుతున్న టెక్నాలజీ వల్ల కొంత ప్రయోజ నాలు ఉన్న దానివల్ల అనర్థాలు ఎక్కువగా ఉంటున్నా యని మానసిక నిపుణులు తెలుపుతున్నారు. పాప ఏడుస్తుంది అంటే సెల్ ఫోన్ ఇవ్వు ఊరుకుంటుంటే అనే రోజులు వచ్చేసాయి. పిల్లలు ఏడాది నుంచే సెల్ఫోన్ హెడ్డింగ్ అయిపోతున్నారు. అదే మంచిదను కొని చిన్నారులకు సెల్ ఫోన్ ఇచ్చేసి తమ పని తాము చేసుకుంటున్నారు. సెల్ ఎందుకిచ్చావే అంటే ఫోను ఇస్తేనే కానీ ఊరుకోవడం లేదని పెద్దల మాట మారుతున్న సాంకేతికత పరిజ్ఞానం రోజురోజుకు చిన్నారులను వారి తల్లిదండ్రులకు దూరం చేస్తుంది. ఉద్యోగాలు వ్యాపారాలు ఇతర బాధ్యతలతో తల్లిదం డ్రులు బిజీగా ఉంటూ చిన్నారి పిల్లలను నిర్లక్ష్యం చేస్తున్న సంస్కృతి నేటి సమాజంలో రోజురోజుకు పెరి గిపోతుంది. బాల్యం ప్రతి ఒక్కరి జీవితంలో ఆనంద మైన జ్ఞాపకం కానీ నేటి తరం చిన్నారులు మాత్రం ఆనంద క్షణాలకు మాత్రం ఆనంద క్షణాలకు దూరమ వుతూ వారికే తెలియని ఒంటరి జీవితాలను గడుపుతు న్నారు. పొద్దున బడికి వెళ్లిన పిల్లలు ఇంటికి వచ్చితిని పడుకున్న తర్వాత తల్లిదండ్రులు ఇంటికి వచ్చే పరిస్థి తులు ప్రస్తుతం అనేక కుటుంబాలలో కనిపిస్తున్నాయి. ఒకవేళ తొందరగా వచ్చిన ఫోన్లో తల్లిదండ్రులు బిజీగా ఉంటుంటే పిల్లలు టీవీలో బిజీగా ఉంటున్నారు. తల్లి దండ్రులు ఏం చేస్తున్నారో పిల్లలకు పిల్లలు ఏం చేస్తున్నారు తల్లిదండ్రులు తెలియని పరిస్థితి. ఇలాంటి పోకడలు నేటి సభ్య సమాజం ఆలోచిస్తే తల్లిదండ్రుల ప్రేమకు దూరమై మానసిక ఒత్తిడిని అనుభవిస్తున్న ఎంతోమంది చిన్నారులకు సైతం మేలు జరుగుతుంది. సెల్ ఫోన్ లో సోషల్ నెట్వర్కింగ్ అందుబాటులోకి వచ్చాక అరచేతిలో ప్రపంచం చూస్తున్నారు. నిండ పదేళ్లు కూడా నిండని చిన్నారులు సోషల్ నెట్వర్క్ లతో బిజీ అవుతున్నారు. ఫేస్బుక్, టెలిగ్రామ్, ట్విట్టర్, యూట్యూబ్, వాట్సప్, పబ్జి, రకరకాల గేమ్స్ తో వీడియో మాధ్యమాలు మేలు కంటే దుష్పరిణామాలే అధికంగా చూపిస్తున్నాయి. నిన్న మొన్నటి వరకు పాఠశాల స్థాయి విద్యార్థులు ఇంటికి రాగానే టీవీలో కార్టూన్ కార్యక్రమాలకు అతుక్కుపోయేవారు. కానీ ఇప్పుడు స్మార్ట్ ఫోన్ అరచేతిలో పెట్టుకొని ప్రపంచాన్ని చూస్తున్నారు. గతంలో పాఠశాల నుంచి ఇంటికి వచ్చిన పిల్లలు ఆడుకోవడానికి వెళ్తే వారిని వెతికి తీసు కొచ్చేవాళ్లం. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రస్తుత పరిస్థితుల్లో ఆడుకోమని చెప్పిన వెళ్ళని పరిస్థితి పిల్లలది. స్మార్ట్ ఫోన్ ఉంటే చాలు పిల్లలు ఇంట్లోనే బందీ అవుతు న్నారు. గతంలో పట్టణాల్లోని పిల్లలు మాత్రమే స్మార్ట్ ఫోన్లతో ఆడుకునేవారు ప్రస్తుతం పలు మండలాలలోని



ఏజెన్సీ గ్రామాలలో పిల్లలు కూడా స్మార్ట్ ఫోన్ లకు ఆకర్షితులై ఫోన్ల కోసం తల్లిదండ్రులతో పోట్లాడుతు న్నారు. పిల్లలు యొక్క వయసుకు వచ్చిన పిల్లలపై తల్లి దండ్రులు కన్నేసి ఉంచాలని నిపుణులు సూచిస్తున్నారు. అవసరం మేరకే వారి మిత్రులతో మాట్లాడుతూ.. ఉండాలని ప్రవర్తనలో మార్పులకు కారణాలు తెలుసు కొని పరిష్కరించాలని అర్ధరాత్రి వరకు చదువుతుంటే క్రమంగా ఈ అలవాటును మాన్పించాలని చదువుకునే సమయంలో తలుపులు మూయవద్దని చెప్పాలని వారి మొబైల్ ల్యాప్టాప్ వంటి వారిని ఒప్పించకుండా చెక్ చేస్తూ ఉండాలి. చెడు వ్యసనాలకు బానిసలు అయితే వెంటనే కౌన్సిలింగ్ ఇప్పించాలని ఆలస్యంగా పడుకొని ఆలస్యంగా నిద్ర లేవడం వల్ల ఎన్నో దుష్పరిణామాలు ఉంటాయని నిపుణులు సూచిస్తున్నారు. నిద్రలేమితో మతిమరుపు, జ్ఞాపకశక్తి మందగించడం వంటివి జరు గుతాయని తెలుపుతున్నారు. దీంతో ప్రతి విషయంలో చిరాకు కోసం వస్తుందని తెలిపారు. ఇవే కాక అధికంగా మొబైల్ వాడకంతో తలనొప్పి ,కంటి చూపు తగ్గడం వంటివి సమస్యలు అధికమవుతాయని వైద్యులు చెబుతున్నారు.

# ఆర్యవైశ్యుల కలల సింహస్వప్నం పొద్దుటూరి నాగేశ్వరరావు

(మొదటిపేజీ తరువాయి)

పొద్దుటూరి వీరభద్రం–ప్రమీల దంపతులకు ముగ్గురు సంతానంలో ఇద్దరు కుమార్తెలు కాగా నాగేశ్వరరావు ప్రథమ సంతానం. ప్రస్తుత మహబూబాబాద్ జిల్లాలోని కొరవి మండలం నల్లెలలో కొన్నేళ్లు ఉన్న నాగేశ్వర రావు కుటుంబం బయ్యారం గొల్లగూడెంలో కొన్నాళ్ళు కుటుంబపోషణకై జీవనోపాధి కోసం ఆనాటి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని సింగరేణి మండలం చిన్నమడపల్లి గ్రామానికి వలస వచ్చి ఇక్కడే స్థిరపడి దాదాపు 35ఏళ్ళు అక్కడే నివాసం ఏర్పరచుకుని జీవనం సాగించారు. నాగేశ్వరరావు తండ్రి చిన్న కిరాణాబడ్డీ దుకాణం నడుపుతూ సైకిల్ పై కూరగాయలు అమ్మి కుటుంబాన్ని పోషించేవారు. పొద్దున్న వెళితే ఒళ్ళు హూనం అయ్యేలా కూరగాయలు అమ్మితే వచ్చిన అతికొద్ది పైకంతోనే కుటుంబ అవసరాలతో పాటు ముగ్గురుపిల్లలను చదివించి ఉన్నంతలో వారికి ఏలోటు లేకుండా చూసేవారు. ఇంటికి పెద్దకొడుకు కావడంతో ఇంటి ఆర్థిక పరిస్థితులను అర్థం చేసుకుంటూ తనఇష్టాలను కాదనుకుని చిన్నచిన్న కోరి కలను సైతం తన చెల్లెళ్లకోసం నాగేశ్వరరావు ప్రతీది త్యాగం చేసేవారు. దిగువ మధ్యతరగతి కుటుంబంలో పుట్టిన ఆయనకు బాల్యం నుంచే ఈపేదరికం నుంచి బయటకొచ్చి తనవాళ్ళను గొప్పగా చూస్తూ పేదలకు సేవచేయాలనే తలంపుతో ఉండేవారు. అందుకుగాను టీటీసీ వరకు చదువుకొన్న నాగేశ్వరరావు వ్యవసాయం మీదున్న మక్కువతో ఎరువుల రంగంలో ప్రభుత్వం ఇచ్చే డిప్లొమా కూడా పూర్తిచేసి వ్యవసాయం పట్ల తనకున్న మక్కువను చాటుకున్నారు. చదువు పూర్తయిన అనంతరం పలుఉద్యోగాలకు అప్లై చేసి విసుగు చెందిన నాగేశ్వరరావుకు ఆర్యవైశ్యులకి ఉద్యోగాలు అంతతేలికగా రావనే పెద్దల అపోహ బలంగా నాటుకుపోయి తనకెంతో ఇష్టమైన వ్యవసాయ రంగంలో రాణించేందుకు నిర్ణయించుకు న్నారు. అలా ఇల్లందు పట్టణంలోనే ఫెర్టిలైజర్ ఎరువుల వ్యాపారి దుకాణంలో నాగేశ్వరరావు గుమస్తాగా చేరారు. గుమస్తాగా చేరిన మొదట్లో కనీసం సైకిల్ కూడా లేకపోవడంతో సింగరేణి మండలం చిన్నమడపల్లి నుంచి ఇల్లందుకు రానుబోను ఇరవైనాలుగు కిలోమీటర్ల దూరాన్ని సైతం లెక్కచేయ కుండా కాలినడకనే వచ్చి పనిచేసేవారు. కొన్నిసార్లు టిప్పర్లలో వచ్చిన ఆయన కొన్నాళ్ల తర్వాత కొత్త సైకిల్ కొనుక్కుని ఇల్లందు వచ్చి గుమస్తాగా పనిచేస్తూ అలా వచ్చిన కొద్దిడబ్బులను తనతండ్రికి అందజేసి కుటుంబ పోషణకు సహకరించడం ప్రారంభించారు. ఉదయం ఆరుగంటలకు ఇల్లందుకు సైకిల్ పై వస్తె గుమస్తాగా అన్నిపనులు ముగించుకుని ఇంటికెళ్ళేసరికి రాత్రి పన్నెండయ్యేది ఇలా రానుబోను 24కిలోమీటర్లు ప్రతిరోజూ సైకిల్ తొక్కుకుంటూ అనేక ఇబ్బందులను తట్టుకొని తన చిన్ననాటి కలలను నెరవేర్చుకునేందుకు అహర్నిశలు నాగేశ్వరరావు శ్రమించేవారు. కంటికి సరైన నిద్రలేకున్న శారీరకంగా ఇబ్బందులున్నా అన్నింటినీ భరిస్తూ తనకష్టాన్ని తనవాళ్ళకు తెలియ కుండా తాను ఉన్నతమైన జీవనాన్ని గడపాలనే ఆకాంక్షతో ఆయన పడిన కష్టాలు వర్ణనాతీతం. ఇలా 2002లో ఇల్లందులో అడుగుపెట్టిన పొద్దుటూరి నాగే శ్వరరావు 12ఏళ్లు గుమస్తాగా పనిచేసిన అనుభవంతో తానుకూడా యజమాని అయ్యి నాలాంటి వారికి ఉపాధి కల్పించాలనే తలంపుతో ఇల్లందు పట్టణంలోనీ జగదంబ సెంటర్ సాయిబాబా గుడిదగ్గర స్వంతంగా ఎరువులరంగంలోకి దిగి వ్యాపారాన్ని ప్రారంభిం చారు. వ్యాపారాన్ని నడుపుతున్న సమయంలో తనదృఢ సంకల్పానికి దేవుని కృప, తల్లితండ్రుల ఆశీస్సులు తోడై వ్యాపారం ముడుపువ్వులు ఆరుకాయ లుగా సాగింది. ఈ నేపథ్యంలో అన్నీ కలిసొచ్చి 2019లో ఇల్లందు పట్టణ నడిబొడ్డైన జగదంబ సెంటర్ సమీపాన నాగేశ్వరరావు ఓపెద్ద బహుళ అంతస్తును నిర్మించుకుని తన కలలను ఒక్కొక్కటిగా నెరవేర్చు కుంటూ వచ్చారు. పూరిగుడిసె నుంచి సొంత బిల్డింగ్ సంపాదించే స్థాయివరకు, రేషన్ బియ్యం తినేరోజుల నుంచి వందలమందికి అన్నదానాలు చేసేస్థాయి వరకు, కాలినడక నుంచి మార్కెట్లో నేడు బెంజ్ కొనే రేంజ్ వరకు పొద్దుటూరి నాగేశ్వరరావు ఎదిగిన తీరు నేటి ప్రజలు, యువతకు ఎంతో ఆదర్శనీయం. ఎదగ డానికి కుటుంబ పరిస్థితులు అడ్డుకావని, చదువు ఒకటే ఉజ్వల భవితకు కారణం కాదని ఇవేమీ లేకు న్నాసరే మనిషి తల్చుకుంటే న్యాయమైన ధృఢసం కల్పం ఉంటే సామాన్య పేదవాడు అసాధ్యాన్ని కూడా సుసాధ్యం చేయగలడని పొద్దుటూరి నాగేశ్వరరావు నిరూపించారు. ఒకరివద్ద గుమస్తాగా కూలీకి పనిచేసి నేడు తననే వందలమంది ఆదర్శంగా తీసుకొని



ఎరువుల వ్యాపారరంగంలో అడుగుపెట్టారంటే పొద్దుటూరి సృష్టించిన ఇంపాక్ట్ ఎటువంటిదో అర్థం చేసుకోవచ్చు. ఇప్పుడు ఇల్లందు నియోజకవర్గంలో 40 నుంచి 45ఊర్లు, 15మందివరకు సర్పంచులు, ఎంపీ టీసీలు తనకు సపోర్ట్ చేస్తుంటారంటే అతిశయోక్తి కాదనే చెప్పాలి. ఎరువుల వ్యాపారంలో నేడు నంబర్ వన్ గా నిలిచిన చెక్కుచెదరని చరిష్మా నాగేశ్వరరావు సొంతం. ఇదేకోవలో 2023లో తన ఆర్యవైశ్యుల కోసం, పేదప్రజల కోసం ఏమైనా చేయాలనే తలంపుతో పనిచేస్తున్న ఆయన ఆర్యవైశ్య మహాసభ, ఫెర్టిలైజర్స్ అండ్ సీడ్స్ అసోసియేషన్ ఇల్లందు మండల అధ్యక్షులుగా గెలుపొందారు. ఏనాడూ మూలాలను మర్చిపోనీ పొద్దుటూరీ తనవద్దకు వచ్చే పేదరైతులకు రెండు, మూడుసార్లకు సరిపడేలా విత్తనాలు, ఎరువులు ఉచితంగా అందజేస్తూ రైతుల కళ్లల్లో ఆనందం కోసం పరితపించే మహోన్నతవ్యక్తి పొద్దుటూరి. రైతులకు పెట్టుబడిగా ఇచ్చిన డబ్బులు లక్షల్లో రావాల్సి ఉన్నప్పటికీ బయట వేరే వ్యాపారు లలా ఏఒక్క రైతును ఇబ్బంది పెట్టకుండా వ్యవసాయం కలిసొచ్చినప్పుడే ఇవ్వండని చెప్పి దేశానికి వెన్నుముక అయిన రైతుకు బాసటగా నిలుస్తు వస్తున్నారు. ఎంత వ్యాపారం చేసినా తక్కువ లాభాలను ఆశిస్తూ తనకు వచ్చిన రూపాయలో అర్ధరూపాయి దానధర్మాలకే కేటా యించడం ఆనవాయితీగా కొనసాగిస్తూ ప్రజల్లో ఎనలేని గుర్తింపును సొంతం చేసుకున్నారు. ఇలా ప్రతి ఏడాది అన్నదానాలు, ఎవరొచ్చినాసరే కాదనకుండా సహాయాలు, దుర్గమ్మ, వినాయకచవితి, బొడ్రాయి, విగ్రహ ప్రతిష్టలకు పొద్దుటూరి నాగేశ్వరరావు చేస్తున్న దానధర్మాలకు కొదవేలేదు. ఇవేకాకుండా అయోధ్య రామమందిరానికి, ఇల్లందు అయ్యప్ప ఆలయానికి విరాళాలు, లోకల్ టూ నాన్ లోకల్ ఎవరొచ్చి సహాయం అని అడిగినా కాదనకుండా మినిమం 20 వేలరూపాయల వరకు ఇవ్వడం, నిరుపేదింటి ఆడబిడ్డ పెళ్లిఖర్చులు భరించడమేకాక బంగారు మంగళసూ త్రాలు అందించడం, వృద్ధుల ఆసుపత్రి ఖర్చులు, పేద విద్యార్థుల చదువులకు ఇలా అనేకానేక గుప్తదానాలు చేస్తూ వస్తున్నారు. కుడిచేతితో చేసినసాయం ఎడమచే తికి తెలియకూడదనే సామెతను ఫాలో అవుతూ ఇప్పటికే సేవా కార్యక్రమాలకే కొన్నిలక్షల రూపాయలు స్వచ్ఛందంగా ఖర్చుపెట్టిన ఆర్యవైశ్య ముద్దుబిడ్డ, యువ కెరటం నాగేశ్వరరావు తన సేవాతత్పరతను కొనసాగి స్తున్నారు. యువతకు నాగేశ్వరరావు యూత్ ఐకాన్ గా మారారు. కరోనా సమయంలో పేదల పెన్నిధిగ నాగేశ్వరరావు కొనియాడబడ్డారు. ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షుడు గెలుపులో సైతం పొద్దుటూరి కీలకపాత్ర పోషించారు. ఆర్యవైశ్య సంఘం, సంక్షేమం కోసం7లక్షలు, జిల్లా ఆర్యవైశ్య, ఫెర్టిలైజర్ భవనానికి 5లక్షలు వితరణగా అందజేసి గతంలో ఎవరూ చేయ నివిధంగా చేసిచూపించి అసలైన నాయకుడంటే నాగే శ్వరరావు అనేంతలా ఆర్యవైశ్యుల్లో పేరుప్రఖ్యాతలు ఘడించారు. తెలంగాణ ఆగ్రో ఇన్పుట్ డీలర్స్ తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ ఇంచార్జిగా కొనసాగు తున్న నాగేశ్వరరావు కరోనా సమయం నుంచి స్వచ్ఛందంగా చేస్తున్న సేవలను గుర్తించిన రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఇటీవలే నాగేశ్వరరావుకు భద్రాద్రి జిల్లా ఆర్యవైశ్య ఇంచార్జిగా పదవీ బాధ్యతలు అప్పగించడంతో ఆర్యవైశ్యుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమ య్యాయి. జిల్లావ్యాప్తంగా ఎంతో పేరుగాంచి ఎందరికో స్ఫూర్తిదాయకంగా నిలిచిన పొద్దుటూరి నాగేశ్వరరావు సమాజసేవకు మరింతగా పాటుపడేం దుకు దేవుడు దీర్ఘాయుష్షును ప్రసాదించాలని భవిష్య త్తులో ఆయనకన్న కలలన్నీ సాకారం కావాలని సూర్య పత్రిక మనసారా కోరుకుంటూ అభినందిస్తోంది.

## నేటి బాలలే రేపటి పౌరులు

- పలు పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**



నేటి బాలలే రేపటి జాతి నిర్మాతలు అన్న నెహ్రూ మాటలకు భారత తొలి ప్రధాన స్వర్గీయ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా మండల వ్యాప్తంగా ప్రభుత్వ ప్రవేట్ పాఠశా లలో,ముందస్తుగా మైలారం,ఎంపీయుపిఎస్ పాతూరు, సందిబంధం, శాంతి విద్యానికేతన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలు పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని విద్యార్థులు ప్రత్యేకమైన వేషధారణ దుస్తులు ధరించి, ప్రత్యేక ప్రదర్శనలో ఆకట్టుకు న్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జోగ రాంబాబు, బొజ్జ, వీరన్న, ప్రిన్సిపల్ మహిత, ఉపాధ్యాయులు రాజకు మార్, బావుసింగ్, ఇస్లావత్ హతిరామ్, రవీందర్, మోహన్, ప్రీ ప్రైమరీ టీచర్ సత్యవతి,స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దీక్ష పరులకు మహా అన్నదానం

**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**



మండల పరిధిలోని మర్కోడు గ్రామంలో దయాకర్ చారి లక్ష్మీ ప్రసన్న జ్యూయలరీ షాప్ యజమాని దంపతుల నూతన గృహప్రవేశం సందర్భంగా శుక్రవారం సత్యనారాయణ స్వాగతం అమ్మవారికి పూజలు నిర్వహించారు. భక్తులు వారి ఇంటికి తండోప తండలుగా తర లివచ్చి అమ్మవారి వద్ద కొబ్బరికా యలు కొట్టి తీర్థ ప్రసాదాలు స్వీక రించారు. అనంతరం అయ్యప్ప దీక్ష పరులకు మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్వాములు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సహకార వారోత్సవాలు...

**-జెండాను ఆవిష్కరించిన సొసైటీ అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు..**

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**



మండల పరిధిలోని గుంపెన వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో శుక్రవారం 72వ సహకార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. సొసైటీ అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు సహకార జెండాను ఎగరవే శారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల అభివృద్ధికి సహకార సంఘాలు తోడ్పాటు అందిస్తున్నాయని, సహకార సంఘాలు రైతులకు సకాలంలో పంట రుణాలతో పాటు విత్తనాలు ఎరువులు పురుగుమందులు అందిస్తున్నాయని, రైతులు ఆరుగాలం పండించిన పంటను కొనుగోలు చేస్తూ రైతుల ఆర్థిక అభివృద్ధికి సహకరిస్తున్నాయి అన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ కే శ్రీనివాసరావు, సొసైటీ సభ్యులు పోట్రు వెంకటేశ్వరరావు, గాలం కాటంరాజు, దావా వెంకట రామయ్య, సొసైటీ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# భూదస్తావేజులు మిస్సింగ్

- అందజేసినవారికి నగదు ప్రోత్సాహకం

**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)**



ఇల్లందు పట్టణానికి చెందిన రాయని లలితమ్మకు సంబంధించిన ఇంటి హక్కుపత్రాలు అక్టోబర్ 21వ తారీఖున ఖమ్మం బస్టాండ్లో పోయినట్లు వారి కుమారుడు రాయని రాజు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. గతనెల 21న పనినిమిత్తం ఖమ్మంకు వెళ్లగా అక్కడ బస్టాండ్లో ఇంటి ప్లాట్ పత్రాలు పోయినవని, ఎవరికైనా దొరికితే 9177761947 నంబర్ కు కాల్ చేసి తనకు అందజేయాలని కోరారు. అందజేసినవారికి నగదు ప్రోత్సాహకం ఇస్తానని తెలిపారు. దొరికినవారు ఈ ప్లాట్ పత్రాలతో ఎటువంటి లావాదేవీలు జరుపలేరని దీనిపై రాయని లలితమ్మకు కుమారుడైన తనకే పూర్తి హక్కులు ఉంటాయని రాయని రాజు పేర్కొన్నారు.

# ఘనంగా పాల్ రాజ్ జయంతి వేడుకలు

- విజయవంతమైన మెడికల్ క్యాంపు
- 250 మందికి పరీక్షలు ,మందులు అందజేత
- క్యాంపులో పాల్గొన్న నేతాజీ, రాధా హాస్పిటల్స్

**భద్రచలం ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్)**



పాల్ రాజ్ ఇంజనీరింగ్ కళాశాల ఫౌండర్, వేమూరు మాజీ శాసనసభ్యులు స్వర్గీయ డాక్టర్ సతీష్ పాల్ రాజ్ 80వ జయంతి వేడుకలు ఆయన కుమారుడు క్రాంతి విద్యాలయం డైరెక్టర్ సోమరౌతు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాల్ రాజ్ జయంతిని పురస్కరించుకొని స్థానిక క్రాంతి విద్యాలయంలో నేతాజీ హాస్పిటల్, రాధా హాస్పిటల్ వారి సౌజన్యంతో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ మెడికల్ క్యాంపు లో ఎముకల వైద్యులు డాక్టర్ హేమంత్, లాప్రోస్కోపిక్ సర్జన్ జి.శ్రీనివాస్ , స్త్రీ ప్రసూతి వైద్యులు డాక్టర్ అలీనా శాంతి రోగులను పరీక్షించారు. నేతాజీ హాస్పిటల్ వారు ఉచితంగా షుగర్, 2500/- విలువ కలిగిన ఎముకల సాంద్రత పరీక్షలను నిర్వహించారు. రాధా హాస్పిటల్స్ వారు ఈసిజి ,రక్త పరీక్షలు ఉచితంగా అందించారు. 250 మంది పరీక్షలకు హాజరు కాగా వారందరికీ టానిక్స్ ,మందులు ఉచితముగా అందించటం జరిగింది . యస్.యస్. ఆప్టికల్స్ ఆధ్వర్యంలో 100 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ సమత మాట్లాడుతూ క్రాంతి విద్యాలయం చదువులతో పాటు సామాజిక సేవలో కూడా ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కమల, లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు సోమశేఖర్ ,వెంకటరెడ్డి, నరసారెడ్డి, జిందా ,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రమణారెడ్డి, క్రాంతి విద్యాలయం అధ్యాపక బృందం ,మారుతి నర్సింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



## దమ్మపేటలో డివైడర్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ..

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)**

మండల కేంద్రంలోని జరుగుతున్న రోడ్డు డివైడర్ పనులను శుక్రవారం అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యుల జారే ఆదినారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా నూటికి నూరు శాతం నాణ్యతతో డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనులను త్వరగతిన పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వ నిధులు ప్రజలకు ఉపయోగపడే దిశలో జరుగుతున్న పనులు అత్యుత్తమ నాణ్యతతో నిర్మాణం చేయాలన్నారు. నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సాధ్యమైనంత త్వరగా పనులను పూర్తిచేసి పట్టణ ప్రజలకు లైటింగ్ వెలుగులను అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తో పాటు స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి

**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)**



మండలపరిధిలోని గొందిగూడెం గ్రామ సమీపంలో ట్రాక్టర్ అదుపు తప్పిప గోతిలో పడిపోవటంతో డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఇటుక బట్టీల్లో కార్మికుడిగా పనిచేస్తున్న వ్యక్తి ఒరిస్సా రాష్ట్రానికి చెందిన చెందినవాడిగా గుర్తించారు. స్థానికుల ఫిర్యాదు మేరకు అశ్వాపురం సి.ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## రాయల నరసింహారావు మృతదేహానికి నివాళులర్పించిన మాజీ జెడ్పిటిసి పైడి..

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)**

మండల పరిధిలోని పట్వారి గూడెం గ్రామంలో అనారోగ్యం కారణంగా శుక్రవారం మృతి చెందిన రాయల నరసింహారావు పార్థివ దేహానికి మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతుడి కొడుకు, మాజీ జెడ్పిటిసి పైడి ముఖ్య అనుచరుడు రాయల నాగేశ్వరరావును ఓదార్చారు. ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు తెలిపారు. మృతుడి కుటుంబాన్ని ఓదార్చిన వారిలో మాజీ జెడ్పిటిసి పైడితోపాటు ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, బొల్లి కొండ ప్రభాకర్, తాటి పోతురాజు తదితరులు ఉన్నారు.



## అంగన్వాడి సెంటర్లో బాలల దినోత్సవ వేడుకలు

**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)**

ఇల్లందు పట్టణంలోని వెంగళరావు నగర్ అంగన్వాడి సెంటర్లో బాలల దినోత్సవం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో మధు సాగర్ కుమారుడు దీక్షిత్ తోపాటు మరి కొందరు పిల్లలు గెలుపొందడంతో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ వీ సంపూర్ణ, ఏఎన్ఎం మీనా, శ్రీదేవి, ఆశ వర్కర్ విమల దేవి, అంగన్వాడీ టీచర్ అక్కి రాజు శారద, రాగం రజిత, పిల్లల తల్లి దండ్రులు దీపిక మధు సాగర్, కొత్తపెల్లి రాజు రమ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక భారత నిర్మాత పండిట్ నెహ్రూ..

**ఇల్లందు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)**

పంచశీల సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన శాంతిదూత పండిట్ నెహ్రూ నవభారత నిర్మాత గా పేరుగాంచారని సీనియర్ జర్నలిస్ట్ ఎస్. వి. సూర్య నారాయణ పేర్కొన్నారు. స్థానిక " విజ్ఞాన్ విద్యా సంస్థ " నిర్వహించిన బాలల దినోత్సవ సభ లో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత 17 సం. ప్రధాని గా పని చేసి బహుళార్ధ సాధక ప్రాజెక్టుల ద్వారా సాగు నీరు, తాగునీరు , విద్యుత్ ఉత్పత్తి కై కృషి చేసారని , సహకార సం ఘాల ద్వారా గ్రామీణ అభివృద్ధి కై పంచవర్ష ప్రణాళికల్లో ప్రాధాన్యత కల్పించారని అన్నారు. గ్లింసెస్ ఆఫ్ వరల్డ్ హిస్టరీ , డిస్కవరీ ఆఫ్ ఇండియా అనే పుస్తకాలు ఆయన లోని మేధో సంపత్తికి తార్కాణమని విషదీకరించారు.విద్యా సంస్థ అధి పతి సంతోష్ కుమార్ తివారి మాట్లాడుతూ పిన్న వయసులోనే అత్యున్నత విద్యను అభ్యసించి , సర్వస్వం దేశం కోసం త్యాగం చేసి క్విట్ ఇండియా ఉద్యమం ద్వారా స్వాతంత్ర్య సమరం లో పాల్గొని గాంధీ నేతృత్వం లో క్రియాశీలపాత్ర పోషించారని తెలిపారు. చివరగా విద్యాసంస్థ కరస్పాండెంట్ మాట్లాడుతూ దాదాపు 9 సం. జైలు జీవితం గడిపినా ఆయన చిత్తశుద్ధి , కార్యదక్షత , దేశభక్తి నేటి తరానికి ఆదర్శమని, భావి భారత వికాసానికి విద్యాసంస్థలే పునాదులు వేయాలని పేర్కొ న్నారు. తదుపరి విద్యార్థులకు చాచా నెహ్రూ జీవిత చరిత్ర తెలిపే షార్ట్ ఫిల్మ్ ప్రదర్శన తో సమావేశాన్ని ముగించారు.

# వృద్ధాశ్రమంలో వృద్ధులకు మెడికల్ క్యాంప్

**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)**

మండల కేంద్రంలో మంచి కంటి నగర్ లో గల ఆరిఫ్ అండ్ రోషిని వృద్ధాశ్రమంలో శుక్రవారం మెడికల్ క్యాంపు మెయింటినెన్స్ ఆఫీసర్ సిడిపిఓ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఆశ్రమంలోని రికార్డ్స్, ఆశ్రమం గదులు, భోజనం, సదుపాయాలను పరిశీలించారు. అనంతరం వారి ఆధ్వర్యంలో వృద్ధులకు డాక్టర్ నాగరాజు గారిచే వైద్య పరీక్షలు నిర్వహించారు. వృద్ధులకు ఆరోగ్యం పట్ల తగిన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగరాజు . గవర్నమెంట్ హాస్పిటల్ సిస్టర్స్ ఏఎన్ఎం వెంకట నరసమ్మ, లక్ష్మి కుమారి. ఆశ వర్కర్ సావిత్రి . ఆరిఫా అండ్ రోషిని రీమా వృద్ధాశ్రమ నిర్వాహకురాలు షహనాజ్ బేగం మెహరాజ్ దంపతులు పాల్గొన్నారు



## పండిట్ జవహర్ లాల్ జయంతి వేడుకలు

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారత దేశ మాజీ ప్రధాని, దివంగత పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు తపెట లక్ష్మి నర్సయ్య,సీనియర్ ఉపాధ్యాయు లు రామిశెట్టి శ్రీనివాసరావు నె హ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంత రం జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు క్విజ్ కాంపిటీషన్ నిర్వహించారు. ఉపాధ్యాయులు మాట్లా డుతూ జవహర్లాల్ నెహ్రూ ఇంగ్లాండ్ లోని కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ లో ఉన్నత విద్యను అభ్యసించి న్యాయవాదిగా పనిచేశారని తెలిపారు.నెహ్రూ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారని, రాజకీయాల్లో ప్రవేశించి భారత దేశ తొలి ప్రధానమంత్రి గా విశేష సేవలందించారని పేర్కొన్నారు.ప్రపంచ శాంతి కొరకు ఆయన కృషి చేశారని, ఆయన పుట్టినరోజు నవంబర్ 14న జాతీయ బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గురుమూర్తి, శాంతకుమారి, ఉమా,వెంకటేశ్వర్లు, రామ నాథం, ఉమామహేశ్వరీ, సర్దార్ పటేల్, కృష్ణ, అరుణకుమారి, శకుంతల, సునీత తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

- అగ్రికల్చర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు

**మణుగూరు ఆర్ సి/పినపాక,సూర్య (మేజర్ న్యూస్)**

ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పినపాక అగ్రికల్చర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు సూచించారు. శుక్రవారం సహకార సంఘం చైర్మన్ రవి శేఖర్ వర్మ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామనాథం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం మాట్లాడుతూ ధాన్యం కుప్పలు కుప్పలుగా రోడ్లపై ఆరబోసి ఉండడంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కావడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వెళ్ళగా వెంటనే ధాన్యం కొను గోలు కేంద్రాలను ప్రారంభించాలని ఆదేశించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాలతో పినపాకలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం కార్యాలయం సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు కొండేరు సంపత్, కోడిరెక్కల సాయికుమార్, స్వతంత్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



### బిటిపిఎస్ సిఈ పై
## ఆరోపణలు మానుకోవాలి

**బిటిపిఎస్ కాంట్రాక్టర్ల అసోసియేషన్**

**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)**

బిటిపిఎస్ సిఈ బిచ్చన్న పై కావాలని కొంతమంది శక్తులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని.. ఆయనపై ఆరోపణలను ఖండిస్తున్నట్లు బిటిపిఎస్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సెక్రెటరీ రమేష్, ఉపాధ్యక్షులు సోంపల్లి శ్రీను అన్నారు. శుక్రవారం పినపాక మండలం ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్ లో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. చీప్ ఇంజనీర్ భూక్య బిచ్చన్నపై వస్తున్న రకరకాల ఆరోపణలు నిజం కాదన్నారు. గత మూడు సంవత్సరాలుగా పలు సమస్యలపై ఆయనను చాలాసార్లు కలిసినప్పుడు తమకు ప్లాంట్ విధివిధానాలు, పనులపై ఎప్పటికప్పుడు సల హాలు సూచనలు ఇస్తూ సంబం ధిత పనులు చేయించుకోవడం జరిగిందన్నారు. సీ ఈ రాకముందు అనేక రకాలైన సాంకేతిక సమస్యలతో అంద వికారంగా ఉన్న భద్రాద్రి పవర్ ప్లాంట్ నేడు అధికారులతో సాంకేతిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్లాంట్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. లోకల్ కాంట్రాక్టర్లుగా ఉన్న తమకు నాణ్యతగా పనులు చేయిస్తూ , కాలుష్య ప్రభావా వారి గురవుతున్న గ్రామాల ప్రజలకు ఉపాధి కల్పిస్తున్నారన్నారు. అలాంటి నిజాయితీ, అంకితభావంతో కష్టపడి పని చేసే అధికారి మీద కొంతమంది కావాలని ఆరోపణలు చేయ డాన్ని తాము ఖండిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దుర్గాప్రసాద్, మహేం దర్, శ్రీను, వెంకటేష్, రామ్మో హన్ రావు, ఎస్ ప్రసాద్ రావు, నితీష్ కుమార్, వెలదండి దిలీప్ కుమార్, నవీన్, పొనగంటి మల్లయ్య, కొండారెడ్డి పాల్గొన్నారు.

# చెట్లు కాదు...విద్యుత్తు స్తంభాలే

- అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యం
- అంధకారంలో ప్రధాన రహదారి
- ఒకవైపు సింగరేణి..మరోవైపు పవర్ ప్లాంట్

**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)**

చెట్ల కొమ్మలు పెడుతున్న క్రమంలో విద్యుత్తు శాఖ అధికారులు అవసరమైతే విద్యుత్తు సరఫరా నిలిపివేసి కరెంటు తీగలకు ఆనుకుని ఉన్న కొమ్మలను తీసివేస్తారు.కానీ మణుగూరులోని పట్టణ శివారు నుండి బయ్యారం వెళ్లే ప్రధాన రహదారి వెంబడి ఉన్న విద్యుత్తు స్తంభాలు చెట్లుగా మారినా కూడా సంబంధిత శాఖల అధికారులు ఏమాత్రం స్పందించకపోవడం వారి నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యంగా దర్శనమిస్తోంది.మణుగూరు నుండి బయ్యారం వైపు వెళ్లే ప్రజలకోసం ఏర్పాటు చేసిన వీధి లైట్లు వెలగకపోవడంతో అటువైపు వెళ్లే ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. విద్యుత్ స్తంభాలు..లైట్లు కూడా ఉన్నట్లు దర్శనమిస్తున్న



ప్పటికీ ..అధికారులు పట్టించుకోకపోవడం వల్ల వాటికి చెట్లు..కొమ్మలు ఎగబాకి విద్యుత్తు స్తంభాలు కూడా చెట్ల మాదిరిగా కనిపిస్తున్నాయి.ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు స్పందించి విద్యుత్ స్తంభాలకు ఉన్న చెట్లను తొలగించి వీధి దీపాలు వెలిగే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

**-అంధకారంలో ప్రధాన రహదారి**

నిత్యం ప్రమాదకరంగా మారిన మణుగూరు నుండి బయ్యారం ప్రధాన రహదారి అంధకారంగా మారింది.ఎప్పుడూ రద్దీగా ఉండే ఈ



రహదారి ప్రమాదకరమైన గుంతలతో ఉన్న రోడ్డుపై ప్రయాణించాలంటేనే జనం జంకుతున్నారు.పగలే ప్రయాణం ఇబ్బందిగా ఉంటే రాత్రి సమయంలో వీధి దీపాలు వెలగక ప్రయాణం మరింత ప్రమాదంగా తయారైంది.ఒకప్రక్క సింగరేణి..మరోవైపు పవర్ ప్లాంటు ఉన్నప్పటికీ చీకట్లో ప్రజల అవస్థలు పట్టించుకునే నాథుడే కరువయ్యాడు.

# టీబీ రహిత సమాజం కోసం కృషి చేయాలి : డాక్టర్ దుర్గాభవాని

**మణుగూరు ఆర్ సి /పినపాక, సూర్య(మేజర్ న్యూస్)**

ప్రతిఒక్కరూ టీబీ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ దుర్గ భవాని అన్నారు. మండల పరిధిలోని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య అధికారుల ఆదేశాల మేరకు టీబీ అలెర్ట్ ఇండియా ఎన్జీఓ బట్టు వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో క్షయవ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025 కల్లా క్షయవ్యాధి అంతం చేయాలనే కార్యక్రమంలో భాగంగా టీబీపై ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. టీబీ రహిత సమాజం



కోసం అందరూ కృషిచేయాలని కోరారు.క్షయ (టీబీ) ముఖ్యంగా ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుందన్నారు.దీనిని పల్మనరీ టీబీ అంటారని తెలిపారు. ఇది ఊపిరితిత్తులతో పాటు, శరీరంలోని ఇతర భాగాలను కూడా ప్రభావితం చేస్తుందని దీనిని ఎక్స్ట్రాపుల్మనరీ టీబీ అని పిలుస్తారన్నారు. ఈ లక్షణాలు కనిపించిన వారికి ప్రభుత్వం పౌష్టిక ఆహారం కోసం సంవత్సరం పాటు ప్రతినెలా ఒక వెయ్యి రూపాయలు అందిస్తుంది అని తెలిపారు. క్షయ వ్యాధి నివారణకు టీకాలు వేయించుకోవడమే కాకుండా క్రమం తప్పకుండా స్క్రీనింగ్ చేయించుకోవాలన్నారు. ఇన్ఫెక్షన్ నియంత్రణ పద్ధతులను అనుసరించి టీబీ సోకిన వ్యక్తులతో సన్నిహిత సంబంధాన్ని పరిమితం చేయాలన్నారు.పోషక ఆహారం తీసుకుంటూ, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ప్రేమ్ కుమార్, టీబిఎక్స్రే ఆఫీసర్ సాయి కృష్ణ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంత..దారుణమా

- వ్యక్తిని ఢీ కొట్టి పరారైన ఇసుక లారీ
- హుటాహుటిన ఆస్పత్రికి తరలింపు
- ప్రాణాలు పోతున్నా..పట్టించుకోరా
- నిద్ర నటిస్తున్న అధికారులు

**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)**

ఇంతకంటే దారుణం ఉంటుందా..మనుషుల ప్రాణాలంటే లెక్కలేదా..రోడ్లపై ప్రయాణించే ప్రజలకంటే ఇసుకే ముఖ్యమా..అసలు లారీలను అదుపుచేసే అధికారులే లేరా..గత కొద్దిరోజులుగా మణుగూరు నుండి బయ్యారం వరకు ఇసుక లారీలతో ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడుతున్నా అధికారుల్లో మాత్రం చలనం రావడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.శుక్రవారం సాయంత్రం తిర్లాపురం గ్రామ సమీపంలో సాంబాయిగూడెం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తన ద్విచక్ర వాహనంపై వెళుతుండగా వెనుకనుండి ఓ ఇసుక అతడి ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టడంతో వెంటనే అతడు కిందపడ్డాడు.ఆ లారీ డ్రైవర్



కనీసం ఆ వ్యక్తికి ఏమయిందో కూడా చూడకుండా పరారయ్యాడు.సమయానికి స్థానికులు స్పందించి అతడిని 108 ద్వారా మణుగూరు ఆస్పత్రికి తరలించారు.

**-నియంత్రణ లేని లారీలు**

ఇసుక లారీలతో నిత్యం ఏదో ఒక సమస్య వస్తున్నా..అధికారులు మాత్రం ఏమీ పట్టనట్లుగా వ్యవహరించడంపట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఇంటి నుండి బయలుదేరిన వ్యక్తి ఇంటికి క్షేమంగా వెళతాడో లేదో అని బిక్కుబిక్కుమంటూ రోడ్డు పైకి వస్తున్నారు. రాజుపేట



వద్ద ఇసుక లారీలతో పడుతున్న ఇబ్బందులు తట్టుకోలేక అక్కడి ప్రజలు రోడ్డెక్కారు.మణుగూరు పట్టణంలో ఎక్కడ చూసినా లారీలే దర్శనమిస్తున్నాయి. ప్రధాన రహదారికి ఇరువైపులా లారీల రాకపోకలతో బెంబేలెత్తిపోతున్నారు.కొంతమంది లారీ డ్రైవర్లు మద్యం సేవించి లారీలను నిర్లక్ష్యంగా నడుపుతుంటే..మరికొందరు సెల్ ఫోన్ చెవు దగ్గర పెట్టుకుని ఇష్టానుసారంగా లారీలను నడుపుతున్నారు.ఏది ఏమైనా నష్టం ప్రజలకే.

# అభివృద్ధికే పట్టం కట్టారు : జూపల్లి రమేష్

- జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ గెలుపు చరిత్రాత్మకం
- రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తాం
- దండాబత్తుల నరేష్




**అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)**
తెలంగాణ రాష్ట్రం మొత్తం ఎదురుచూసిన ఉపఎన్నిక జూబ్లీహిల్స్ ఫలితాలు అశ్వారావు పేట పట్టణం లో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరిపారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఫలితం సాధించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ గెలుపు చరిత్రాత్మకమని కాంగ్రెస్ శ్రేణులు పేర్కొన్నారు. జూపల్లి రమేష్ బాబు మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారని ఈ గెలుపుని ఆదర్శంగా తీసుకొని క్షేత్రస్థాయిలో నాయకులు కార్యకర్తలు మండల నాయకులు పనిచేయాలని సూచించారు.మండల కాంగ్రెస్ యువ నాయకులు దండా బత్తుల నరేష్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ గెలుపు నియోజక వర్గస్థాయిలో ప్రతి కార్యకర్తకు భరోసా ఇచ్చిందని రెట్టింపు ఉత్సాహంతో స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ జెండా పాతుతామని, ప్రజలకు క్షేత్రస్థాయిలో సంక్షేమ పథకాలు అందజేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జూపల్లి రమేష్ బాబు, జూపల్లి ప్రమోద్, మండల అధ్యక్షుడు తుమ్మ రాంబాబు, మిండా హరిబాబు, ఆళ్ల సత్యనారాయణ, పేరం నాగబాబు, నార్లపాటి అశోక్, పైడి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ విజయం పట్ల ఇల్లందులో విజయోత్సవ సంబరాలు

**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా ఇల్లందులోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయం వద్ద ఆనందోత్సాహాలతో విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరై విజయానందాన్ని కార్యకర్తలతో పంచుకున్నారు. జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు విజయం సాధించాడని వార్త అందిన వెంటనే పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు క్యాంప్ కార్యాలయానికి చేరుకొని ఎమ్మెల్యే కోరం కనకయ్య కి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పార్టీ ఆఫీస్ ఆవరణలో బాణసంచా పేల్చి ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు. ప్రదేశ్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పార్టీ నాయకత్వం సమిష్టిగా పనిచేయడం, ప్రజల ఆశీర్వాదం, అభ్యర్థి నవీన్ యాదవ్ కు ప్రజాదరణ ఇవన్నీ కలిసి కాంగ్రెస్‌కు ఈ విజయాన్ని అందించాయని ఎమ్మెల్యే కోరం కనకయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్




కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు, కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు పులి సైదులు, దొడ్డ డానియల్, మున్సిపల్ మాజీ చైర్మన్ లు దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, అనసూయ, వైస్ చైర్మన్ జానీ, మాజీ కౌన్సిలర్లు అంకెపాటి నవీన్ కుమార్, సుదర్శన కోరి, కమల్ కోరి,పార్టీ నాయకులు మడుగు మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, చిల్లా శ్రీను,రాము, ధనుంజయ్, భార్గవ్ ,వెంకన్న సార్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.




# "ఎక్స్ లెంట్" గా బాలల దినోత్సవ వేడుకలు

**-ఆట..పాటలతో అలరించిన చిన్నారులు**

**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)**
మణుగూరులోని 'ఎక్స్ లెంట్ స్టార్ హైస్కూల్ సి–టైపులో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలు ఘ నంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మణుగూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగబాబు, మండల విద్యాధికారి స్వర్ణజ్యోతి హాజరయ్యారు.చిల్డ్రన్స్ డే సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులను అందచేశారు. ఈ సందర్భంగా సి ఐ నాగబాబు మాట్లాడుతూ విద్యార్థులందరూ ఉన్నత ఆశయాలతో కష్టపడి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని సందేశమిచ్చారు. సెల్ ఫోన్లలకు దూరంగా ఉండాలని తెలియజేస్తూ, సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. అనంతరం ఎం ఈ ఓ మాట్లాడుతూ క్రమశిక్షణతో ఇష్టం తో, కష్టపడి చదివి పాఠశాలకు మంచి గుర్తింపు తేవాలని సూచించారు. ఎక్స్ లెంట్ విద్యాసంస్థల చైర్మన్ యూసఫ్ షరీఫ్ మాట్లాడుతూ తమ పాఠశాలలో చదివిన విద్యార్థులు చాలా మంది ఇతర దేశాలతో ఉద్యోగాలు సాధించి స్థిరపడ్డాని. అతకాకుండా ప్రభుత్వానికి చెందిన దాదాపు అన్ని రంగాలలో ఉద్యోగాలు సాధించారని తెలుపుటకు గర్వంగా ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యారులు సాంస్కృతిక కార్యక్రమాలలో ఆట పాటలతో అందరిని అలరించారు.కార్యకములో ఖాదర్ , యాకుబ్ షరీఫ్, సమీన, సామియ నయ్యర్, జీనత్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## బాల బాలికలను పనిలో పెట్టుకోవడం

# చట్టరీత్యాలు నేరం




- జడ్జి కీర్తి చందనారెడ్డి

**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)**
సమాజంలో నివసిస్తున్న బాల బాలికలను కిరాణా షాపుల్లో, హోటల్స్, కర్మాగారాలలో పనిలోకి పెట్టుకోవడం చట్టరీత్యా నేరమని ఇల్లెందు మెజిస్ట్రేట్ పోర్టు జడ్జి కీర్తి చందనారెడ్డి అన్నారు. శుక్రవారం బాలల దినోత్సవం సందర్భంగా స్థానిక ఎస్సీ హాస్టల్లో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడారు. ఒకవేళ చట్టాన్ని ధిక్కరించి పనిలోకి పెట్టుకున్నట్లయితే అట్టివారు శిక్షార్హులు అని ఆమె పేర్కొన్నారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని మనం చెప్పుకుంటున్న ఈ రోజుల్లో బాలలను పనిలోకి పెట్టుకుంటూ చట్టాన్ని అతిక్రమిం చడం నేరమని అన్నారు. ఒకవేళ నేరం విలువైతే వారికి శిక్షతో పాటు జరిమానా కూడా విధించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాలలకు నిర్వహించిన ఫీజు పోటీల్లో గెలుపొందిన వారికి కీర్తి చందన రెడ్డి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉమామహేశ్వర రావు, భరత్, హాస్టల్ వార్డెన్ జ్యోతి పాల్గొన్నారు.



# పాఠశాలను పరివేక్షణ చేసిన జిల్లా అకాడమిక్ మోనిటరింగ్ అధికారి : నాగరాజశేఖర్

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**
మండల పరిధిలోని పెద్దిరెడ్డిగూడెం పంచాయతీ రజబలి నగర్ లోని ప్రభుత్వ పాఠశాలను శుక్ర వారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి నాగరాజశేఖర్ ఎంఈఓ ఉండేటి ఆనంద్ కుమార్ తో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన జోహార్ లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి, విద్యార్థులకు డ్రాయింగ్ బుక్స్,రంగు పెన్సి ల్లు, లైబ్రరీ బుక్స్ అందజేశారు. అనంతర విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థులు జోహార్ లాల్ నెహ్రూ ను ఆదర్శంగా తీసుకొని విజ్ఞానాన్ని అందించే పుస్తకాలను బాగా చదవాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా విద్యాశాఖ ఆదేశానుసారం ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లా డుతూ విద్యార్థులను తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకుం టూ ఉండాలని, విద్యార్థులు విధిగా పాఠశాలకు హాజరయ్యేలా కార్యచరణ ఉండాలని, విద్యార్థుల ప్రగతి పట్ల తల్లిదండ్రులకు పూర్తి అవగాహన ఉండాలన్నారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, ప్రాథ మిక పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.




## 58 వ జాతీయ గ్రంథాలయ

# వారోత్సవాలు నిర్వహణ

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)**
ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) పాల్వంచ గ్రంథాలయ, సమాచార విభాగం ఆధ్వర్యంలో 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి పద్మ అధ్యక్ష త న నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రము లో ప్రిన్సిపాల్ విద్యార్థులు ఉద్దేశించి ప్రసంగిస్తూ పుస్తక పఠనము ద్వారామెరుగైన సమాజము నిర్మాణము జరుగుతుందని, ప్రతి విద్యార్థి పుస్తక పఠనము అలవర్చుకోవలని ప్రతి రోజు గ్రంధాలయానికి వెళ్లి జ్ఞానాన్ని మెరుగుపరుచుకోవాలనీ సూచించారు. గ్రందాలయ, సమాచార విభాగాము అధిపతి డాక్టర్.బి కొండలరావు ప్రసంగిస్తూ జాతియ స్థాయిలో గ్రంథాలయ ఉద్యమము వ్యాప్తికి తొలి సంకేతం ఇచ్చిన నవంబర్–14వ తేదీ గుర్తుంపుగా ఈ రోజు నుండి నవంబర్ 20 వరకు గ్రంధాలయ వారోత్సవాలు జరుపుకోమని భారత ప్రభుత్వం నిర్ణయించాడము జరిగిందని తెలిపారు. విజ్ఞాన్ని పెంపొందించుకోడనికి ఆలోచన పరిధిని విస్తృతం చేసుకోడానికి ఉన్నత వ్యక్తిత్వానికి సంపాదించుకోడానికి పుస్తక పఠనము ప్రతిరోజు అలవర్చుకోవలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాలలో పుస్తకప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఐక్యూఏసి కోర్డినేటర్ డాక్టర్ జె.మాధవి, కళాశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గున్నారు.

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
శనివారం 15 నవంబర్ 2025

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విజయోత్సవ సంబరాలు..

## -ఘనంగా నిర్వహించిన ఏదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు, ఖమ్మం రూరల్ కాంగ్రెస్ నాయకులు.







**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించిన ఏదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు.రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కృషి ఫలితంగా శుక్రవారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీ తో గెలుపుని ఖమ్మం జిల్లా ఏదులాపురం కాంగ్రెస్ నాయకులు మరియు పొంగులేటి అభిమానులు టపాసులు కాల్చి, స్వీట్స్ పంచి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు, ఏదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు మరియు అభిమానులు అధిక సంఖ్య లో పాల్గొని లినవీన్ యాదవ్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ నాయకులు మండల అధ్యక్షులు కళ్లెం వెంకట్ రెడ్డి, మద్ది వీరారెడ్డి , అంబటి సుబ్బారావు, ఏటుకూరి సుధాకర్, వెంపటి సురేష్ , వెంపటి రవి, అశోక్ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి.నాగమణి, గార్ల రాజశేఖర్ ,మాజీ ఉప సర్పంచ్ బత్తుల ప్రసాద్ బత్తుల వెంకన్న ,బత్తిని యాలాద్రి, ఆడెపు ఆంజనేయులు ,బత్తుల కిరణ్ ,కొండం అంజి ,బత్తిని మహేష్ రుద్ర వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రలో నిలిచిపోయేలా ప్రదర్శన, సభ

## -10 లక్షల మందికి శతాబ్ది ఉత్సవ సందేశం

## -జన సేవాదళ్ శిక్షణ ప్రారంభ సభలో బాగం

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం జిల్లా చరిత్రలో నిలిచిపోయేలా డిసెంబర్ 26న సిపిఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహించనున్నట్లు సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. వందేళ్ల పోరాట చరిత్రను, సాధించిన విజయాలను నేటి తరానికి తెలియజేయడంతో పాటు పెరుగుతున్న కమ్యూనిస్టుల అవసరానికి అనుగుణంగా భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ ప్రకటించనున్నట్లు ఆయన తెలిపారు. జన సేవాదళ్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సిపిఐ ఖానాపురం హవేలీ శాఖ ఆధ్వర్యంలో లకారం ట్యాంక్బండ్పై జరుగుతున్న శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ డిసెంబర్ 26న జరిగే ప్రదర్శనలో 10 వేల మంది యువ కమ్యూనిస్టులు, జన సేవాదళ్ కార్యకర్తలు కదం -తొక్కనున్నట్లు ఆయన తెలిపారు. ఇందు కొరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 10 వేల మందికి శిక్షణ -ఇస్తున్నామని హేమంతరావు తెలిపారు. ఇప్పటికే శతాబ్ది ఉత్సవ ముగింపు సభ ప్రచారం సాగుతుందని ఈ నెల 21న రాష్ట్ర స్థాయి జాతా, ఖమ్మంజిల్లాలో పర్యటించనుందని హేమంతరావు తెలిపారు. సూర్యాపేట జిల్లా నుంచి 21న -నేలకొండపల్లిలోకి ప్రవేశిస్తుందని నేలకొండపల్లి, ముదిగొండ, ఖమ్మం, కొణిజర్ల, వైరా, తల్లాడ, ఏన్కూరు మీదుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోకి ప్రవేశిస్తుందన్నారు. జన జాగృతిలో భాగంగా ఖమ్మంజిల్లాలోనూ కమ్యూనిస్టు పార్టీ ప్రజా సంఘాల



ఆధ్వర్యంలో మూడు జాతాలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. వందేళ్లలో కమ్యూనిస్టు పార్టీ సాధించిన విజయాలను నేటి తరానికి తెలియజేయడంతో పాటు పెరుగుతున్న కమ్యూనిస్టుల అవసరాలకు "అనుగుణంగా యువతరాన్ని కమ్యూనిస్టు పార్టీ వైపు ఆకర్షించేందుకు 10 లక్షల మందికి మహాసభ సందేశాన్ని అందించేవిధంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ ప్రక్రియ డిసెంబర్ మొదటి వారం నుంచి ప్రారంభమవుతుందని హేమంతరావు తెలిపారు. శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ప్రత్యేక కళా రూపాలను రూపొందిస్తున్నామని -తెలిపారు. సభలు, సమావేశాలు, సెమినార్లు నిర్వహించడంతో పాటు ప్రత్యేకంగా వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రపై కవి సమ్మేళనం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కమ్యూనిస్టు ఉద్యమంలో పనిచేసి అమరులైన వారితో పాటు సాయుధ తెలంగాణ పోరాట కాలంలో అశువులు బాసిన అమరుల చరిత్ర ప్రతిభింభించేలా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. శిక్షణ శిబిరానికి శిక్షకులుగా రాష్ట్ర -సమితి సభ్యులు సిద్దినేని కర్ణకుమార్ వ్యవహరించగా ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి ఎస్కే జానిమియా, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు గాంధీ, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ, ఏఐవైఎఫ్ నాయకులు -మామిళ్ల శ్రీనాథ్, మద్దోజు శ్రవణ్, చింతల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవ్ రెడ్డి భవన్ లో జవాహర్‌లాల్ నెహ్రూ 136 వ జయంతి వేడుకలు

## -ముఖ్యఅతిథిగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):** జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు భారత స్వాతంత్ర ఉద్యమ నాయకుడు భారత మొట్టమొదటి ప్రధాని పండిత్ జవాహర్‌లాల్ నెహ్రూ 136 వ జయంతి వేడుకలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగావ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరై నివాళులు అర్పించి అనంతరం జవాహర్‌లాల్ నెహ్రూ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... స్వతంత్ర ఉద్యమ నాయకుడు భారత మొట్టమొదటి ప్రధాని దేశ నిర్మాణంలో అలుపెరగని శ్రామికుడు సంఘసంస్కర్త బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి దేశాన్ని ప్రపంచ పటంలో అగ్రగామిగా నిలిపిన గొప్ప ముందుచూపు ఉన్న నాయకుడు జవహర్ లాల్ అని ఆయన సేవలను స్మరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శాసన సభ మాజి సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, నగర కాంగ్రెస్ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, ఖమ్మం నియోజకవర్గ పి సి సి సభ్యులు, జిల్లా ఓ బి సి సెల్ అద్యక్షులు పుచ్చకాయల వీరభద్రం,ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్, కమర్తపు మురళి,జిల్లా సేవాదళ్ అద్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, నగర ఓ బి సి సెల్ అద్యక్షులు బాణాల లక్ష్మణ్,అగ్రికల్చర్ మార్కెట్ డైరెక్టర్ బోజెడ్ల సత్యనారాయణ, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, జాకీర్ హుస్సేన్, నూకారపు వేంకటేశ్వరరావు, ఫరీద్ ఖాద్రి,ఆలే సాయి కిరణ్, చల్లా ప్రతిభారెడ్డి, జహీర్, యశ్వంత్నాయకులు పాల్గొన్నారు.

# కాల్వొడ్డు నెహ్రూ చౌక్‌లో జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలలో పాల్గొని నివాళులర్పించిన

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**

భారత తొలి ప్రధాని, దివంగత జవహర్ లాల్ నెహ్రూ గారి జయంతి పురస్కరించుకుని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నయా బజార్ నెహ్రూ చౌక్ లో జవహర్ లాల్ నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేశారు. స్థానిక కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల మాట్లాడుతూ భారత తొలి ప్రధానిగా భారతదేశానికి విశేష సేవలందించి టెక్నాలజీ రంగంలో కొత్త పుంతలు తొక్కించిన నెహ్రూ జీవితం ఆదర్శ నీయమని నాటి నెహ్రూ నుండి నేటి రాహుల్ గాంధీ వరకు ఆ కుటుంబం భారతదేశానికి విశిష్ట సేవలు అందిస్తుందని ఆ కుటుంబమంతా ప్రజాసేవకంకితమైందని కొనియాడారు. ఈ సందర్భంగా చాచా నెహ్రూ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు గారు, త్రీ టౌన్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ఎర్రం బాలగంగాధర్ తిలక్ గారు, కార్పొరేటర్లు కమర్తపు మురళి, లకావత్ సైదులు, నాయకులు నాగండ్ల దీపక్ చౌదరి, కొప్పెర ఉపేందర్, గజ్జల వెంకన్న, షేక్ గౌస్, డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, డివిజన్ నాయకులు తొగరు భాస్కర్ కాటం కొమురయ్య కాటం యాదయ్య బాల్దే నాగేశ్వరరావు, ఎమ్మె రామకృష్ణ, శనిగరం ఉప్పలయ్య, గోనెల రవిశంకర్, కన్నం రమేష్ , చల్లా రమేష్ , తుపాకుల మధు,సెల్వం జ్ఞానేశ్వర్, బోజడ్ల సత్యనారాయణ, షేక్ జానీ , జాకీర్, లక్కీ ఉపేందర్, పత్తికొండ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో విజయం

## -మధిరలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. ఆ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ 25 వేల ఓట్లకు పైగా మెజార్టీతో గెలుపొందారు. ఈ నేపథ్యంలో మధిర లో కాంగ్రెస్ నేతలు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపునకు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలే కారణం అన్నారు. కేటీఆర్,హరీష్ రావు చేసిన తప్పుడు ప్రచారాలను జూబ్లీహిల్స్ ప్రజలు తిప్పికొట్టారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇస్తున్న సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్ళు, రైతులకు రుణమాఫీ, ధాన్యానికి మద్దతు ధర తో పాటు బోనస్, 200 యూనిట్ ల ఉచిత విద్యుత్ ఈ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు దోహదం చేశాయని పేర్కొన్నారు. ఈ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం మల్లు భట్టి విక్రమార్క అవిశ్రాంతంగా పని చేశారని గుర్తు చేశారు.ఈ సంబరాలలో మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ ఎరుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, బాణావత్ వెంకటరమణ నాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, పత్తిపరపు సంగయ్య మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చి రామయ్య పట్టణ కాంగ్రెస్ నాయకులు షేక్ జహంగీర్, షేక్ బాజీ, బోల్లెద్దు రాజేంద్ర, బండారు నరసింహారావు, మాగం ప్రసాద్, గద్దల విజయ్, కర్నాటి శీను, ఎండి రహీం, గౌసుద్దీన్, భాష, దూదేకుల జానీ, మదార్ సాహెబ్, సజ్జ ప్రసాద్ మరియు వివిధ హోదాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.





# జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు.....

### -అభివృద్ధికి మలుపు

### - మండల యూత్ కాంగ్రెస్ నాయకులు నల్లమల్ల నిరణ్ కుమార్, గద్దల సుధాకర్






**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

జూబ్లీహిల్స్ ఎన్నికల్లో గెలవడం ద్వారా కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఉన్న నమ్మకం మరోసారి స్పష్టమైందని తిరుమలాయపాలెం మండల యువజన కాంగ్రెస్ నాయకులు నల్లమల్ల నిరణ్ కుమార్, గద్దల సుధాకర్ అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ అఖండ మెజారిటీతో గెలుపొందడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని మరోసారి రుజువైందన్నారు. బిఆర్ఎస్ పార్టీ పదేళ్ల వైఫల్యాలను ఎండగడుతూ, రెండేళ్లలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించామని,ఇలాంటి తీర్పు ద్వారా అభివృద్ధిలో మరింత ముందుకు వెళ్తామని అన్నారు. బీసీల పట్ల చిత్తశుద్ధి ఉన్న పార్టీగా జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఒక బీసీ వర్గానికి చెందిన నవీన్ యాదవ్ ను నిలబెట్టడం ద్వారా బీసీలపై నిజమైన కమిట్మెంట్ కాంగ్రెస్ పార్టీకి ఉందని మరోసారి రుజువైందని, ఎమ్మెల్యే గా ఎన్నికైన నవీన్ కుమార్ యాదవ్ కి హార్థిక శుభాకాంక్షలు తెలియజేస్తూ, జూబ్లీహిల్స్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అబద్ధపు ప్రచారాలతో, సెంటిమెంట్ తో ఎన్ని రాజకీయాలు చేసినా జూబ్లిహిల్స్ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారని, ఇదే జోష్ లో రాబోయే స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతామన్నారు.

# పురుగుమందు త్రాగి యువతి మృతి

### -ఆర్ఎంపీ వేధింపుతోనే ఆత్మహత్య - కుటుంబ సభ్యులు

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరణి(కారేపల్లి నవంబర్14)మండలంలో పురుగు మందు త్రాగి యువతి ఆత్మహత్య చేసుకున్న ఘటన కారేపల్లి మండలం రేలకాయలపల్లికి శుక్రవారం చోటు చేసుకుంది. రేలకాయలపల్లికి చెందిన జర్పుల సందీప్తి (20) ఖమ్మంలో ఉంటూ చదువుకుంటుంది. ఏన్కూర్ మండలానికి నామ నరేష్ రేలకాయలపల్లిలో ఆర్ఎంపీగా పని చేస్తున్నాడు.ఆర్ఎంపీ నరేష్ కొంతకాలంగా సందీప్తిని ప్రేమిస్తున్నాని, ఆమె ఉంటున్న ఖమ్మం వెళ్ళి సరదాగా పోటోలు దిగాడు.వీరి ప్రేమ విషయం తెలిసిన సందీప్తి తల్లిదండ్రులు బాలికను ఇంటివద్దనే ఉంచారు.ఈక్రమంలో నరేష్ తాము ఇద్దరు దిగిన పోటోలను సోషల్‌మీడియా ద్వారా ప్రచారం చేయటంతో ఈ విషయమై యువతి తల్లిదండ్రులు నరేష్ వేధింపులకు గురిచేస్తున్నారని ఈనెల 6వ తేదిన నరేష్ పై కేసు పెట్టారు.ఈక్రమంలో యువతి గురువారం పురుగు మందు సేవించగా గమనించిన తల్లిదండ్రులు ఆమెను ఆసుపత్రికితరలించి చికిత్స నిర్వహి స్తుండగా పరిస్థితి విషమించి మృతి చెందింది. ఆర్ఎంపీ నరేష్ వేధింపులతోనే తమ బిడ్డ ఆత్మహత్యకు పాల్పడిందని యువతి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

# నాటి బాలలే నేటి బావి భారత పౌరులు

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**




తిరుమలాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాల లో నవంబర్ 14న జరిగిన బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయ పాత్రల్లో జీవించి అన్ని తరగతులు బోధించే ఉపాధ్యాయులను తరువాత ఆటపాటలతో గడుపుతూ నృత్యాలతో ఆనందంగా ఈ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఈ వేడుకలకు జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విజేతలైన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేశారు ప్రధానోపాధ్యాయురాలు విజయకుమారి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పిల్లలు శారీరక, మానసిక, భావోద్వేగ, అభివృద్ధితోపాటు నిర్ణీత సబ్జెక్ట్ లలో అభ్యస ఫలితాలను సాధించాలని కోరారు

# ఎస్.వి.యం. సెంట్రల్ పబ్లిక్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**




ఎస్.వి.యం. సెంట్రల్ పబ్లిక్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాలలో స్వయంపాలన దినోత్సవాన్ని నిర్వహించగా, విద్యార్థులు ఉపాధ్యాయుల స్థానంలో పాఠాలు బోధిస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం వివిధ క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పూర్వ విద్యార్థి డా. నవీనా మమార్ (డెంటల్ డాక్టర్) దీపప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు ఆసక్తితో చదువుకుని సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని సూచించారు. పిల్లల విద్యలో తల్లిదండ్రులు మరింత చురుకైన పాత్ర పోషించాలని కోరారు.డైరెక్టర్ డా. కిషోర్ అకాడమిక్ ఇన్‌చార్జ్ ఉమాశ్రీ మాట్లాడుతూ విద్యార్థుల్లో దేశభక్తి, శ్రమ, క్రమశిక్షణల పట్ల అభిరుచి పెరగాలని, నైపుణ్యాలతో దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని అన్నారు. పాఠశాల అందించే అవకాశాలను వినియోగించుకుని విద్యలో రాణించాలని పిలుపునిచ్చారు.సాంస్కృతిక కార్యక్రమాలు సందడి చేసాయి. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సంబరాలు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



జూబ్లీహిల్స్ జరిగిన ఉప ఎన్నికల ఫలితాలల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పెనుబల్లి మండల కాంగ్రెస్ శ్రేణులు విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు పంది వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో వియం బంజర్ రింగ్ సెంటర్లో బాణాసంచా పేల్చి శు భాకాంక్షలు తెలిపారు. ముఖ్య మంత్రి రేవంత్ నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వానికి జూబ్లీ హిల్స్ ఓటర్లు బ్రహ్మ రథం పట్టరాని ఈ ఉప ఎన్నికల్లో విజయం సాధించడం కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నింపిదని స్థానిక ఎన్నికల్లో కూడా ఇదే పునరావృతం అవుతుందని మండల పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరావు వ్యాఖ్యనించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పంది వెంకటేశ్వరరావు, చీకటి రామారావు, పొట్లపల్లి వెంకటేశ్వరావు, మేకతోట్టి కాంతయ్య, ఈడ కమలాకర్, మాలోతు రాధ కృష్ణ, అచంటి శ్రీను, కర్రి కమలాకర్, మల్లెల రాజా, రాజ్ కుమార్, గోదా చెన్నారావు మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్బీ కానిస్టేబుల్ బలవన్మరణం..

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్**



మానసికపరిస్థితి బాగోలేక ఓ కానిస్టుబుల్ ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం బాసిత్నగర్కు చెందిన ధరావత్ బాలాజీ(45) ఖమ్మం ఎస్బీలో కానిస్టేబుల్గా ఉద్యోగం చేస్తున్నాడు. బాలాజీకి భార్య శీరిష, నలుగురు పిల్లలు ఉన్నారు. గత కొంత కాలం క్రితం బాలాజీకి రోడ్డు ప్రమాదంలో తలకు బలమైనగాయమైంది. దీంతో తలలో బ్లడ్కాట్ కావడంతో అప్పటి నుంచి మానసికపరిస్థితి బాగోలేదు.శుక్రవారం భార్య శీరిషను డబ్బుల కోసమని ఇంటికి పంపించాడు. పిల్లలు స్కూల్‌కు వెళ్లారు. ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్కు చున్నితో ఉరేసుకుని బాలాజీ బలవన్మరణానికి పాల్పడ్డాడు. పిల్లలు స్కూల్ నుంచి వచ్చి బెడ్రూమ్‌లో తండ్రి శవాన్ని చూసి భయపడి విషయాన్ని చూట్టు పక్కల వారికి తెలిపారు. విషయం తెలుసుకున్న రూరల్ పోలీసులు సంఘటన స్థలానికి చెరుకుని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ హస్పిటల్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఎం. రాజు తెలిపారు.